


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 11 జనవరి 2026

పేజీలు 13


## ఒకరికి రాచ మర్యాదలు.. మరొకరికి లాఠీ దెబ్బలా..



# బడుగుల పైనే పోలీసు రుబాబు!

చట్టం పరిధిలో అందరూ సమానులే అన్నది మాట్లాడుకోవడానికి తప్ప ఎక్కడా అమలు కావడం లేదని నల్లమాడ పోలీసులు నిజం చేస్తున్నారు. తప్పు చేయడంలోనూ ఓ సామాజిక వర్గానికి కొమ్ము కాస్తూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులకు ఒకలా, అగ్రకులాలకు చెందిన వ్యక్తులకు ఒకలా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన రెండు ఘటనల్లో పోలీసులు పక్షపాతంగా వ్యవహరించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్

02



## తప్పు చేస్తే ఎవరినీ వదిలిపెట్టం..

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.

ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్: తప్పు చేస్తే ఎవరిని వదిలి పెట్టమని, నేరస్తుల ఆస్తులను కోర్టులకు అటాచ్ చేస్తామని, చట్టాన్ని ఎవరు కూడా చేతుల్లోకి తీసుకోకూడదని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామమైన రావులచెరువు గ్రామంలో 120 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ డిఎస్పి హేమంత్ కుమార్ తో పాటు నిర్వహించారు. ఇంటింటిని వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, ముఖ్యంగా రౌడీ షీటర్లు, గతంలో హత్య కేసుల్లో ఉన్న ఫ్యాక్షనిస్టులు , శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల ఇళ్లను పరిశీలించారు. గతంలో హత్య కేసుల్లో ఉన్న ఫ్యాక్షనిస్ట్ ఇళ్ల వద్దకు వెళ్లి ఇకనుండి మీరు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని మొత్తం 40 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. తదుపరిఎస్పీ గ్రామసభ నిర్వహించి ప్రజలకు నేరాలు, గొడవలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్పీ

మిగతా 3లో



## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి సవిత

రొద్దం, మేజర్ న్యూస్ :
రొద్దం మండల కేంద్రం నుంచి హిందూపురం వైపు బయలుదేరిన ఆర్టీసీ బస్సులో మంత్రి సవిత ప్రయాణించారు. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌలభ్యంపై మహిళా ప్రయాణికులతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## దేశ నిర్మాణానికి యువతే పునాది..

మిగతా 4లో

## ఇచ్చిన హామీని నెరవేర్చిన మన చంద్రన్న..

### ఎమ్మెల్యే పరిటాల సునీత

పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభం దిశగా అడుగులు...

రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యం..



రాప్తాడు నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా ఉన్న పేరూరు (అప్పర్ పెన్నార్) ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభం దిశగా అడుగులు పడుతున్నాయి. 2018సంలో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో భూసేకరణ చేసి ఈ పనులు ప్రారంభించారు. అయితే ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఎక్కడిపనులు అక్కడే ఆగిపోయాయి. పైగా భూమిచ్చిన రైతులకు గత ప్రభుత్వం పరిహారం కూడా ఇవ్వలేదు.

రామగిరి మేజర్ న్యూస్ :
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ పనులు తిరిగి ప్రారంభించే దిశగా అనేక ప్రయత్నాలు చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబుని పలు సార్లు కలిసి దీనిపై విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ పనులు ప్రారంభానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా ఇందుకు సంబంధించి శనివారం రోజు అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. హంద్రీనీవా ఎస్ఈ ఇతర అధికారులతోపాటు మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు (పేరూరు) వరకు 54కిలోమీటర్లు కాలువ తవ్వకంతో పాటు, 4లిఫ్ట్‌లు, 112 స్ట్రక్చర్లు, సోమరవాండ్ల పల్లి ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఇతర పనుల గురించి చర్చించారు.

మిగతా 2లో



రీసర్వేలో తప్పులు ఉంటే

## రైతులు ఇప్పుడే సరిచేసుకోవాలి

ఫిబ్రవరిలో పట్టాదారు పాస్‌పు స్తకాల పంపిణీ

వంకరకుంట గ్రామ సభలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం వంకర కుంట గ్రామంలో శనివారం నిర్వహించిన రీసర్వే గ్రామ సభను జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రీసర్వే ప్రక్రియ పూర్తయిన నేపథ్యం లో ఫిబ్రవరి నెలలో పంపిణీ చేయనున్న పట్టాదారు పాస్‌పు స్తకాల్లో ఎలాంటి తప్పులు లేకుండా రైతులు ముందుగానే పరిశీలించి, ఏదైనా ఉంటే సరిచేసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా రైతులతో జేసి ముఖాముఖి మాట్లాడారు. రీసర్వేలో నమోదైన వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే గ్రామ రెవెన్యూ అధికారి, తహసీల్దార్, ఆర్డీవో దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా అన్ని తప్పులు సకాలంలో సరిదిద్దే బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## రీసర్వేలో తప్పులు ఉంటే ఇప్పుడే రైతులు సరిచేసుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతరం గోపేపల్లి గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించి, ఇప్పటికే పట్టాదారు పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రీసర్వే కు సంబంధించిన తప్పులు, అభ్యంతరాలను తక్షణమే సరిచేయాలని ఆర్డీవో, తహసీల్దారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, తహసీల్దార్ కె. మనోజ్ కుమార్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి జగన్మోహన్ రెడ్డి, గ్రామ సర్వే యర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చిన మన చంద్రన్న

▸▸ మొదటి పేజీ తరువాయి

రైతులకు చెల్లించాల్సిన పరిహారం గురించి చర్చించారు. ఇందులో ప్రస్తుతం రూ.8.2 కోట్లు రైతులకు చెల్లించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు వివరించారు. బెళుగుప్ప మండలంలో 5కిలోమీటర్లు కాలువ కోసం, కోనంపల్లి దగ్గర 15ఎకరాలు కాలువపల్లి దగ్గర 33ఎకరాలు భూమిని సేకరించాల్సి ఉందన్నారు. 50స్ట్రక్చర్లు పూర్తి కాగా, 62స్ట్రక్చర్లు నిర్మాణం చేయాల్సి ఉందని వివరించారు. 4పంప్ హౌస్ ల పనులు త్వరలో ప్రారంభిస్తామని వివరించారు. అలాగే 132/30కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం 8ఎకరాల పొలం సేకరించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ నెలలోనే పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభించబోతున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఇది ఆలస్యమైందన్నారు. కనీసం రైతులకు భూసేకరణ డబ్బు కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా హామీ ఇచ్చారని.. అందుకే ఈ పనులను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు చెప్పారు. జవనరి 20 తర్వాత పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## పోతప్ప స్వామి దేవాలయం స్థలంలో పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలోని పోతప్ప స్వామి దేవాలయం స్థలములో పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ వై కేశప్ప బొమ్మనహాళ్ తహసిల్దార్ సి మునివేలుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతప్ప స్థలములో పొజిషన్ సర్టిఫికెట్లు ఇస్తే పేదలు ఇల్లు నిర్మాణం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం ఎస్సీ సెల్ ప్రతినిధి హెచ్ ఆనంద్, నాగప్ప, టిడిపి నాయకుడు వి ఎల్ రామాంజనేయులు, మహమ్మద్ రఫీ, రాజశేఖర్ కుమ్మరి వన్నూరప్ప, డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో

## ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాల వారీగా సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించబడుతున్న కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధ నేతర పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల భర్తీకి సంబంధించి వివరాలను శుక్రవారం ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప వెల్లడించారు. కాళీ పోస్టులను ఔట్సోర్సింగ్ ( పొరుగు సేవల ) ప్రాతిపదికన భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. పోస్టులకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు 2026 జనవరి 12 నుంచి 2026 జనవరి 23 తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని గుర్తు చేశారు. ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, ఏఎన్ఎం, అకౌంటెంట్, పార్ట్ టైం టీచర్స్, వార్డెన్ పోస్టులు జిల్లా యూనిటీగా, కుక్, హెడ్ కుక్, స్వీపర్, స్కావెంజర్, డే/నైట్ వాచ్మెన్, చౌకిదార్ పోస్టులు మండల యూనిట్ గా ఎంపిక చేసినట్లు చెప్పారు. పోస్టులకు సంబంధించి దరఖాస్తు నమూనా, విద్యార్హత వివరాలు, గౌరవ వేతనం, కేజీబీవీల వారీగా కాళీ పోస్టుల సంఖ్య, ఖాళీల రోస్టర్ పాయింట్లు, ఇతర వివరాలు హెచ్ టీటీపీ://ఎస్ఏఎంఏజీఆర్ఏ ఎస్హెచ్ఐకెహెచ్ఏఏటిపి. బిఎల్ఓజిఎస్పిఓటి. సిఓఎం లో పొందుపరిచినట్లు తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను జిల్లా యూనిట్ గా పరిగణించే పోస్టులకు సమగ్ర శిక్ష కార్యాలయం, మండల యూనిట్ గా పరిగణించే పోస్టులకు మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## నాట్యంలో గెలుపొందడం గుంతకల్ డివిజన్‌కు గర్వ కారణం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** భరతనాట్యంలో గుంతకల్లు విద్యార్థులు గెలపొందడం గుంతకల్ డివిజన్ కు చాలా గర్వకారణమని వ్యక్తులు పేర్కొన్నారు. దక్షణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ డివిజనల్ సాంస్కృతిక పోటీలు 2025లో భాగంగా జనవరి 8, 9 వ తేదీల్లో రైల్ నిలయం, సికింద్రాబాద్లో జరిగిన పోటీల్లో గుంటకల్ డివిజన్ తరఫున పాల్గొన్న విద్యార్థులు క్లాసికల్ గ్రూప్ డాన్స్ విభాగంలో రెండవ బహుమతి సాధించారు. ఈ విజయం సాధించిన విద్యార్థులు శ్రీ లలిత నాట్యాలయం, మండీ బజార్, గుంటకల్ చెందినవారిగా, నాట్యాలయ స్థాపకురాలు లక్ష్మ దుర్గ సమర్థవంతమైన శిక్షణ, కృషి మరియు మార్గనిర్దేశం ఫలితంగా ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు గుంటకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర ఎస్.గుప్తా సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి, వారి కళా ప్రతిభను అభినందించారు. ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం గుంటకల్ డిఆర్ఎం కార్యాలయంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ లక్ష్మ దుర్గ గారు మాట్లాడుతూ.. ఇంటర్ డివిజనల్ స్థాయిలో మా విద్యార్థులు సాధించిన ఈ విజయం గుంటకల్ డివిజన్‌కు గర్వకారణమని, పిల్లల కృషికి ఇది మంచి గుర్తింపు అని తెలిపారు. ఈ డాన్స్ పోటీల్లో చిన్మయి రైల్వే స్కూల్, కావ్య మాంటేస్సరి స్కూల్, పోబట్టి హయాతి విజ్ఞాన్ స్కూల్, వార్ష్నిక కేంద్రీయ విద్యాలయం, వెన్నెల విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.

## బడుగుల పైనే పోలీసు రుబాబు!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏ చిన్న నేరం చేసినట్లు తెలిసినా బడుగుల పైన నల్లమాడ పోలీసులు ప్రతాపం చూపుతున్నారు. తప్పు ఎవరు చేసినా శిక్షంచాల్సిన రక్షకభటులు ఒక సామాజిక వర్గానికి వంత పాడుతూ వేసుకున్న బట్టలు కూడా నలగకుండా వారిని క్షమంగా ఇంటికి పంపించడం, బడుగులు అని తెలిస్తే చితక బాదడం చూస్తుంటే సామాజిక సేవలో ఎంతగా తరించిపోతున్నారో అర్థమవుతోంది. ఈనెల 7వ తేదీన ఎన్. ఎనుములవారిపల్లిలో కోడి పందేలు ఆడుతున్నారని ఐదుగురు వ్యక్తులను స్థానిక ఎస్సై చితకబాది పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. స్టేషన్ కు తీసుకు వచ్చాక మరోసారి వారిని ఎస్ఐ చితకబాదారు. నిజంగా కోడి పందేలు ఆడుతూ వారు దొరికినట్లైతే కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచాల్సిన ఎస్ఐ విచక్షణారహితంగా వారిని చితకబాది ఈసారికి మిమ్మల్ని వదిలేస్తున్నా నేను పిలిచిన ప్రతిసారి స్టేషన్ కు రావాలంటూ వారితో సంతకాలు చేయించుకుని పంపించేశారు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉన్నా ఈనెల 9వ తేదీన చంద్రాయునిపల్లి గ్రామం వద్ద



పేకాట ఆడుతూ ఐదుగురు పోలీసులకు చిక్కారు. వారి చొక్కాలు కూడా నలగకుండా స్టేషన్ కు తీసుకువచ్చి బేషరతుగా వారిని వదిలేశారు. ఇక్కడ తప్పు చేసింది ఎవరైనా శిక్ష ఒకేలా కాకుండా పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లాఠీ దెబ్బలకు కాళ్లు కమిలిపోయిన ఓ యువకుడు నేను కోడి పందాలు ఆడేందుకు రాలేదు, పొరుగు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆవులు కొనుగోలు చేసేందుకు వస్తే ఆవులను చూపించేందుకు అక్కడ వచ్చాను.. వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే నాకు కోడిపందాలతో పనిలేదని మొత్తుకున్నా పరుష పదజాలంతో మాట్లాడి పోలీసులు నోరు మెదపకుండా చేసి విచక్షణారహితంగా చితక బాదారని కన్నీరు మున్నీరవుతున్నాడు. నేను తప్పు చేసి ఉంటే కేసు నమోదు చేసి శిక్షంచాలి కానీ ఇలా గొడ్డును బాదినట్లు బాదుతారా అంటూ ఆ యువకుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## ఆలయ అభివృద్ధిలో నన్ను భాగస్వామ్యం చేసిన గొప్ప భక్తుడు వెంకటేష్

### అయ్యప్ప ప్రియ శిష్యుడు వెంకటేష్ మరణ వార్త బాధిస్తుంది

### వెంకటేష్ ఆత్మ శాంతి చేకూరాలని అయ్యప్పను ప్రార్థిస్తున్నా - ఎమ్మెల్యే సురేంద్రబాబు

### బెంగళూరు ఆసుపత్రిలో వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అవినాష్



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధిలో నన్ను భాగస్వామ్యం చేసిన గొప్ప భక్తుడు వెంకటేష్ మరణం నన్ను కలిసి వేచిందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ వెంకటేష్ గత 35 సంవత్సరాల నుండి పవిత్రమైన అయ్యప్ప స్వామి మాల ధరించి నియోజకవర్గంలో ఎంతో మందిని స్వామి వారి సేవలకు దగ్గర చేసిన గొప్ప భక్తుడు మరణించడం బాధాకరమైన ఎమ్మెల్యే సురేంద్రబాబు భావోద్వేగానికి గురైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతంలో ప్రతి సంవత్సరం వెంకటేశులు అయ్యప్ప స్వామి మాల ధరించి, ఎంతో మంది అయ్యప్ప భక్తులకు ఆదర్శంగా నిలబడ్డారని, నిత్యం అయ్యప్ప స్వామి సేవకు నిమగ్నమైన వెంకటేశులు మరణ వార్త నన్ను కలిచి వేచిందన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాల ధరించి, ఎంతోమంది యువకులకు ప్రజలకు స్వామివారి గొప్పతనాన్ని, అయ్యప్ప నిబంధనలను ప్రతి ఒక్కరికి అవలంబించేటట్లు చేసిన గురుస్వామి అయినటువంటి వెంకటేష్ మరణం నియోజకవర్గంలోని స్వామివారి మాల ధరించిన స్వాములతో పాటు, పట్టణ ప్రజలు శోకసముద్రంలో మునిగారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెంకటేష్ మరణించి మనకు దూరం ఉన్న, వెంకటేష్ ఆశయాలను నెరవేర్చేందుకు కళ్యాణదుర్గం అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యం పూజలు కొనసాగింపు చేస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడానికి అవినాష్ చౌదరిని బెంగళూరు ఆసుపత్రికి పంపించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దు, నేనున్నానని భరోసా కలిగించమని దేవినేని అవినాష్ ను ఆసుపత్రికి పంపించారు. వెంకటేష్ కుటుంబ సభ్యులను అవినాష్ చౌదరి పరామర్శించారు.



## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం కొలగానహళ్లి గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను శనివారం బొమ్మనహల్ తహసిల్దార్ సి మునివేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఈ నెల 2 నుండి 9వ తేదీ వరకు రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభాకర్ నాయుడు, వీఆర్వో, వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్, ఇతర డిగ్రీలకు చేరడానికి తీసుకునే నిర్ణయం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నేడు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రముఖ వ్యక్తులు ప్రతాప్ రెడ్డి, మారుతి దాస్ తెలిపారు. ఈ కార్యక్రమం గుంతకల్ పట్టణంలోనే సక్సెస్ ప్లే స్కూలు లో ఉదయం 11 గంటలకు జరుగుతుందని, దీనిని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం తర్వాత ప్రతి విద్యార్థి, వారి తల్లిదండ్రులు ఉన్నత భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయం కోర్స్ ఎంపిక కెరియర్ నిర్ణయం వారి భవిష్యత్తు విజయాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యాసంస్థల నుండి అనుభవజ్ఞులైన ప్రతినిధులు హాజరై విద్యార్థులకు ప్రత్యక్షంగా మార్గదర్శనం అందిస్తారని, వారి అనుభవాలు సూచనలు విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయాల్లో కీలకంగా సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు తప్పక హాజరుకావాలని కోరారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం, మార్కెట్ యార్డ్‌లో కందుల కొనుగోలు కేంద్రం

### మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లక్ష్మదేవి వెంకటేష్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మార్కెట్ యాడ్ ఛైర్మన్ లక్ష్మదేవి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం రైతులకు న్యాయమైన ధరలు కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన కందులకు మధ్యవర్తుల దోపిడీ లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు జరగాలని ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. కళ్యాణదుర్గం, పరిసర ప్రాంతాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతుల దూరప్రాంతాలకు వెళ్లకుండా, తమ పంటను స్థానికంగానే విక్రయించుకునే అవకాశం కలిగిందని తెలియజేశారు. రైతులకు సరైన తూకం, పారదర్శకత,లావాదేవీలు, తక్షణ చెల్లింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీనివాసులు, సిబ్బంది ప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కుబేర యాదవ్, బలరాం, హనుమంతరెడ్డి, ఓబయ్య, ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు సంక్షమానికి మార్కెట్ యాడ్ ఛైర్మన్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పలువురు అభినందనలు తెలియజేశారు.

# మీ సేవలు స్ఫూర్తిదాయకం

### -రైల్వే సూపర్ సీనియర్ సిటిజన్స్ కు ఆత్మీయ సత్కారం...



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షణ మధ్య రైల్వేలో పనిచేసి పదవీ విరమణ అనంతరం కూడా మానవతా దృక్పథం తో వివిధ రూపాల్లో సామాజిక సేవలం దిస్తున్న పలువురు సూపర్ సీనియర్ సిటిజన్స్ కు ' రైల్వే రిటైర్డ్ సోషల్ వర్కర్స్ యూనిట్ ' సభ్యులు ఆత్మీయ సత్కారం చేశారు. స్థానిక రైల్వేలోని వివిధ విభాగాలలో పనిచేసి పదవీవిరమణ అనంతరం కూడా మానవీయ దృక్పథంతో బాధ్యతాయుతంగా సామాజిక సేవలందిస్తున్న షేక్ అబ్దుల్ ఘనీ, ఐ. ఎం. ఫెర్నాండెజ్ దంపతులకు, ఆలీబాబా,మోహిత్ రామ్ నాయక్, హెచ్ ఎం.రాయులు,దావూద్, ఎస్.లక్ష్మమ్మ (103 సంవత్సరాలు), ఎన్.మహాలింగం, బి.శ్రీనివాసులు, రాబిన్ థమస్ తదితరులు అందిస్తున్న సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, వారి స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సామా జిక సేవా కార్యక్రమాల ద్వారా సేవలు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని రైల్వే రిటైర్డ్ సోషల్ వర్కర్స్ యూనిట్ సభ్యులు జి.రాముడు, భాస్కర్, రాజేష్ ,ఖాదర్ వలీలు పేర్కొన్నారు. శనివారం సూపర్ సీనియర్ సిటిజన్స్ గౌరవార్థం వారి నివాస గృహాలకు వెళ్లి వారిని స్వయంగా కలిసి యోగక్షమాలు తెలుసుకొని ఆత్మీయ సత్కారంచేసి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమాల్లో ఉస్మాన్ ఖాన్, మురళీమోహన్ రావు, రషీద్, కె.ఎం.రావు,ఖాదర్ భాషా,ముని శేఖర్ రావు,పి.ఎం.ఖాన్, డి.జే.రాజేష్,ఆర్.ఎస్ అలీఖాన్, లక్ష్మణ్ణ,జాఫర్ వలీ,శివప్రసాద్, అహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్కేయూ ఇంటర్ కాలేజీల క్రికెట్ టోర్నమెంట్

### - బహుమతులు ప్రధానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కెయూ ఇంటర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ లో శనివారం ముగిశాయి. చివరి రోజు ఆర్డీటీ మైదానంలో ఉదయం జరిగిన యస్.యస్.బి.యన్ డిగ్రీ కళాశాల , ఎస్.ఎస్ జి.ఎస్ డిగ్రీ కళాశాల గుంతకల్లు జట్ల మధ్య జరిగిన పోరులో ఎస్.ఎస్ జి.ఎస్ డిగ్రీ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో యస్.యస్.బి.యన్ డిగ్రీ కళాశాల జట్టును ఓడించి 35 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో షాహిద్ రాజా 24 బంతులకు గాను 24 పరుగులు సాధించారు. 25 బంతులకు గాను 30 పరుగులు సాధించారు. విజేత జట్టుకు డా.బి.జెస్సీ సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కెయూ యస్వీ డిగ్రీ కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధర రెడ్డి క్రీడా విభాగాధిపతులు శుభాకాంక్షలు తెలిపారు. ఆటగాళ్లు ప్రదర్శించిన క్రీడాస్ఫూర్తి క్రమశిక్షణకు ప్రశంసలు లభించాయి. ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్టర్ డా.ఈ రమేష్ బాబు,సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కెయూ డా.బి.జెస్సీ కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధర రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ విజేత రన్నరప్ జట్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, ఎస్.ఎస్ జి.ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్లు యం.శ్రీనివాసులు నాయక్, యం.రామ్మోహన్, బి.ఆనంద్,శ్రీరామ్, జయరాం, ప్రసాద్, బాషా, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే ఎవరినీ వదిలిపెట్టం..

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పకడ్బందీ సోదాలు కొనసాగుతాయి అని,ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా, గొడవలు పడిన చూస్తూ ఊరుకోమని అటువంటి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, మొబైల్ స్కానింగ్ డివైసెస్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు వినియోగించామ ని తెలిపారు.పాత నేరస్తుల వివరాలను సేకరించి రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామంలో గతంలో ఫ్యాక్షన్ హత్యలు జరిగాయని ఇందులో ఉన్న వారిని కలిసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో మళ్లీ తప్పు చేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో హెచ్చరించడం జరిగిందన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, మీ పిల్లల ఉద్యోగుల సమయంలో ఎలాంటి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు పోలీస్ శాఖ నుండి ఇవ్వడం జరుగుతుందన్నారు.

జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ , సిఐలు ప్రభాకర్, శ్రీధర్ , ఆర్ ఐ. రవికుమార్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలను నియంత్రించాలి

### ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి నాగ మద్దయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని ఎక్సైజ్ పరిధిలో ఎక్కడా అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి నాగమద్దయ్య ఆదేశించారు. శనివారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి. నాగమద్దయ్య ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఎం. శ్రీరామ్ తో కలిసి ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, బోర్డర్ మొబైల్ పార్టీ ఇన్స్పెక్టర్ తో కలిసి ఎక్సైజ్ నేరాలు, ఎక్సైజ్ రెవెన్యూ రాబడి పై సమీక్షించారు. ఎక్సైజ్ సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సంక్రాంతి పండుగ సమయంలో ఎక్సైజ్ పరిధిలో ఎక్కడా అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు జరగకుండా ప్రత్యేక కార్యాచరణతో విస్తృత దాడులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, బోర్డర్ మొబైల్ పార్టీ ఇన్స్పెక్టర్ హసీనా భాను, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెడిపోయిన చేతిపంపునకు మరమ్మతులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని మోపిడి గ్రామం బీసీ కాలనీలో చెడిపోయిన చేతిపంపుకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తెచ్చినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి బోయ వెంకటేశులు తెలిపారు. శనివారం పంచాయతీ అభివృద్ధి అధికారి బోయ వెంకటేశులు మాట్లాడుతూ గ్రామంలోని బీసీ కాలనీలో చేతి పంపు మరమ్మత్తులకు గురి కావడంతో గ్రామస్తులు నీటి సమస్యతో ఇబ్బందులు పడినట్లు గుర్తు చేశారు. స్థానికుల ఇబ్బందులను గుర్తించి చెడిపోయిన చేతి పంపుకు అవసరమైన మరమ్మత్తులు చేయించినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి బోయ వెంకటేశులు తెలిపారు. చేతి పంపు వినియోగంలోకి రావడంతో నీటి అవసరాలు తీరిపోయాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ అరుణ్ కుమార్, స్థానికులు బోయ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము, అన్న ప్రసాదం సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకలు చేయించుకుని మొక్కుబడులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మండలం కురాకుల తోట గ్రామానికి చెందిన హనుమంత రాయుడు (48) ఆరవ తేదీ మంగళవారం విడపనకల్లు మండలం కొత్త కోట గ్రామానికి జాతరకు వెళ్లి అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణంలో బెలుగుప్ప మండల పరిధిలోని గంగవరం గ్రామ సమీపంలో అతని ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలవ్వడంతో, కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా, మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది. మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాలువపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దక్షిణ భారత సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి అరుణ బాయి, స్కూల్ అసిస్టెంట్ ని తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొని అవార్డు గ్రహీతకు శాలువతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ విద్యా రంగంలో ఆమె అందించిన సేవలు, విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషి, క్రమశిక్షణతో కూడిన బోధనా విధానం ప్రశంసనీయమన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టుతూ సమానత్వం, సేవాభావంతో విద్యను అందిస్తున్న ఆమె సేవలు పాఠశాలకు మాత్రమే కాకుండా సమాజానికి గర్వకారణంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఉపాధ్యాయ బృందం ఆమెకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులో సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులను పరిరక్షంచడమే ప్రధాన లక్ష్యం

### మానవహక్కుల రాయలసీమ జోన్ కమిటీ స్పష్టీకరణ

### రాయలసీమ జోన్ ఎంప్లాయిస్ కమిటీ కార్యదర్శి రమణ నేతృత్వంలో కార్యక్రమం

**అనంతపురం, మేజర్ న్యూస్:** ప్రజా మానవ హక్కుల కమిటీ రాయలసీమ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అనంతపూర్ ఇండియన్ మెడికల్ హాల్ మెడికల్ కాలేజీలో జరిగిన కార్మికులు హక్కులు మరియు బాధ్యతలు గురించి విశృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా కురుబ కిష్టప్ప మాట్లాడుతూ విద్యా మరియు కార్మిక చట్టాలు ,వాటి అమలు అవగాహన కల్పించారు. మరియు ఫౌండర్ నాగేంద్ర మాట్లాడుతూ చట్టాలు గురించిన ప్రణాళికలు ఎలా రూపొందించుకోవాలి మరియు హెల్త్ ఇన్సూరెన్స్, పిఎఫ్ వాటిని ఎలా పొందాలి అనే విషయాలను క్షణ్ణంగా వివరించడం జరిగింది.మరియు చందక చర్ల హరి మాట్లాడుతూ విద్యా ,వైద్య , ఆరోగ్య సదుపాయాలు గురించి తెలుపడం జరిగింది. డా: సౌజన్యకుమార్ వైద్య సేవలు గురించి తెలుపడం జరిగింది. ఆధ్వర్యంలో రాయలసీమ ఎంప్లాయ్ వింగ్ సెక్రెటరీ . రమణ ఇందులో రాయలసీమ ఇంచార్జీ రఫీ, అద్యక్షడు రమేష్ బాబు జనరల్ సెక్రటరీ హఫీజ్,ఉపాధ్యక్షడు నరసింహ మూర్తి , , హిందూపురం ఎంప్లాయ్ వింగ్ . సురేశ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు .




## దానిమ్మ పంటలో అంతర పంటగా పి ఎం డి ఎస్ విత్తనాలు

**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండలం, జమ్ములబండ గ్రామంలో గోవిందప్ప రైతు పొలం లో దానిమ్మ పంటలో పి ఎం డి ఎస్ విత్తనాలు వేసే కార్యక్రమంలో డి పి ఎం, యం టి రమేష్ ,ఫ్ యం టి ,యం యం ల్ ,అధికారులు ప్రకృతి వ్యవసాయం అధికారులు మరియు జమ్మలబండ గ్రామ పెద్దలు,స్థానిక రైతులు మహిళలు ఆర్గానిక్ వ్యవసాయం గురించి విశ్లేషించి విత్తనాలు విత్తే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన కమిషనర్ బాలస్వామి..



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ.. ప్రజా సమస్యలపై సమర శంఖం పూరిస్తున్న నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సరం క్యాలెండర్ ను నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ఆవిష్కరించారు. జర్నలిజంలో సరికొత్త సంస్కరణలను అందిపుచ్చుకొని పాఠకులకు మంచి వార్తలు కథనాలను అందిస్తున్న నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు సిబ్బందికి ఆయన శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య కార్పొరేషన్ రిపోర్టర్ ఓబులేసు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణానికి యువతే పునాది..

### పీవీకేకేఐటీలో జాతీయ యువజన దినోత్సవం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో విద్యార్థి కార్యకలాపాల విభాగం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. కె. మనోహర్, సీఎస్‌జీ విభాగాధిపతి డా. మల్లికార్జున్, విద్యార్థి కార్యకలాపాల విభాగ కన్వీనర్ ఆనంద్ డంపెల్లా ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏడు మంది ప్రతిభావంతులైన విద్యార్థులు స్వామి వివేకానంద జీవిత విశిష్టత, ఆయన బోధనలు, యువతపై ఆయన చూపిన ప్రభావం, దేశానికి ఆయన అందించిన ఆదర్శాలపై ప్రభావవంతమైన ప్రసంగాలు చేశారు. భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు తీసుకొచ్చిన ఆయన ఆలోచనలు నేటి యువతకు ఎంత ప్రాసంగికమో విద్యార్థులు తమ మాటల్లో చాటారు. ఈ సందర్భంగా ప్రసంగించిన విద్యార్థులు కౌసర్, చరిత, చందన, హర్ష వర్ధన్, మహమ్మద్ ముజీర్, సంతోష్, వేఘ కృషి. వారి వాక్చాతుర్యం, ఆలోచనాత్మక ప్రసంగాలు విద్యార్థుల్లో అపార ఉత్తేజాన్ని నింపాయి.



ఉత్తమంగా ప్రసంగించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జాతీయ యువజన దినోత్సవ ఆత్మస్ఫూర్తిని నింపడమే కాకుండా, స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడుచుకుంటూ దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలనే సందేశాన్ని బలంగా చాటినట్లు నిర్వాహకులు తెలిపారు. కళాశాల చైర్మన్ డా. పల్లె కిశోర్ మాట్లాడుతూ.. యువత శక్తిని సరైన దిశలో మళ్లిస్తే దేశ భవిష్యత్తు సుస్థిరంగా మారుతుంది. స్వామి వివేకానంద ఆశయాలను జీవితంలో అమలు చేస్తూ, విద్యార్థులు దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భంగా తాను ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# రైతు ద్రోహి చంద్రబాబు...

**అన్నదాతలకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం...**

**రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తే..**

**కమీషన్ల కోసమే పోలవరాన్ని నిర్వీర్యం చేశారు..**

**అమరావతి అన్నదాతల ఉసురు చంద్రబాబుకు తగలక మానదు..**

**రైతు ఉద్యమానికి నాంది పలుకుతాం...**

**ఖబర్దార్ చంద్రబాబు... రైతుల పక్షన వైసిపి నిలుస్తుంది..**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అణువణువు స్వార్థ రాజకీయాలే తప్ప.. ఏనాడు రాష్ట్ర ప్రజల బాగోగులు కోసం పాటుపడని చంద్రబాబు మరోసారి తాను రైతు ద్రోహినని నిరూపించుకున్నారు. తన అనుంగా అనుచరుడు ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా పరోక్షంగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసి అన్నదాతలకు ఈ కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని వైసిపి రాష్ట్ర నాయకులు రమేష్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు దృష్టిలో ఎప్పుడు రైతులంటే చిన్న చూపేనని.. గతంలో కూడా ఆయన రైతు వ్యతిరేకిగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అన్నదాతల సంక్షమ అభివృద్ధి కోసం దివంగత ప్రజా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రకటిస్తే.. విద్యుత్ తీగలపై బట్టలు ఆరవేయాల్సిందే అని ఎగతాళి చేసిన చంద్రబాబు.. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలపై తీవ్ర భారం మోపే విధంగా రూపొందించిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడిన అప్పటి ప్రతిపక్ష పార్టీలు, కమ్యూనిస్టులపై గుర్రాలతో తొక్కించి.. తూటాలతో కల్పించిన నియంత చంద్రబాబు అని దుయ్యబట్టారు. వైయస్సార్ జలయజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టి, అన్ని ప్రాంతాల ప్రజలకు నీటిని అందిస్తుంటే జీర్ణించుకోలేక బురద రాజకీయాలు చేసిన చరిత్ర చంద్రబాబుకు మాత్రమే సొంతమన్నారు. ఒక్క రాయలసీమకే కాదు.. అమరావతిలోని రైతులను తన బినామీలతో అక్కడి అన్నదాతల రెండు లేదా మూడు పంటలు పండే భూములను లాక్కొని ఇప్పుడు వారిని రోడ్డుపాలు చేశారన్నారు. విభజన హామీలలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పోలవరం తామే నిర్మిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో.. కమిషన్ల కక్కుర్తి తో చంద్రబాబు నాయుడు తామే పోలవరం నిర్మిస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. వేలాదిమంది రైతుల నుండి భూములను లాక్కొని వారిని నిర్వాసితులను చేసి పరిహారం కూడా ఇవ్వని దౌర్భాగ్యం ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో తాండవిస్తోంది అన్నారు. రాష్ట్రంలో ప్రాంతం ఏదైనా సరే రైతు అన్న పదం వినిపిస్తే చాలు.. వారిని ఎలా నాశనం చేయాలన్న ఆలోచన చేయడమే చంద్రబాబు నాయుడు ఏకైక అజెండా అని మరొక్కసారి ఆయన చేతల ద్వారా విస్పష్టమైందని, అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ రైతుల పక్షన నిలిచేది వైయస్సార్ కుటుంబం మాత్రమేనని.. రైతుల పక్షన రైతు ఉద్యమాన్ని తమ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నిర్మించి ఈ కూటమి ప్రభుత్వ కూసాలు కదిలిస్తాం. ఖబర్దార్ చంద్రబాబు అని రమేష్ గౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లబ్బే రాఘవ, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బెస్త వెంకటేష్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ఇదైతుల్లా,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బాలాజీ, పార్టీ నాయకులు వంశీ, అప్పితదితరులు పాల్గొన్నారు.

# ఎగువ నిగ్గిడికి ఇక మంచి రోజులేనా?

### గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

### రోడ్డును పరిశీలించిన టిడిపి నాయకులు

**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మండలం లోని మారుమూల కొండగుట్టల మధ్య ఎగువ నిగ్గిడి గ్రామం ఉంది. నిగిడి గ్రామానికి చేరుకోవాలంటే అష్టకష్టాలు పడాల్సిందే. గ్రామానికి కనీసం రోడ్డుసౌకర్యం లేదు. గ్రామస్తులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే.. వారికి వైద్య చికిత్సలు చేయించాలంటే కుటుంబ సభ్యులకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాలి.



సాయంత్రం ఆరు దాటితే ఆ గ్రామానికి వెళ్లలేని దుస్థితి. గ్రామంలోని విద్యార్థులు పాఠశాలలు వెళ్లడానికి, రైతులు పండించిన పంటలను అమ్ముకునేందుకు నానా అవస్థలు పడేవారు. ఇదే విషయాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గ్రామస్తుల ఇబ్బందులను అర్థం చేసుకొని గ్రామానికి తారు రోడ్డు నిర్మిస్తామని పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు టీడీపీ మండల కన్వీనర్ మేడా శంకర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిగ్గిడి గ్రామానికి అద్వాన స్థితిలో ఉన్న రోడ్డును నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. దాదాపుగా 1.5 కిలోమీటర్లు తారు రోడ్డు వేయాల్సి ఉంటుందని నిర్ణయానికి వచ్చారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని మండల కన్వీనర్ తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పనకై కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ఎగువ నిగ్గిడి కూడా మహర్దశ పట్టనందుని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ వీర భార్గవ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఓబులరెడ్డి, సర్పంచ్ దేవేంద్ర, జిల్లా బీసీ సెల్ గంగరాజు, మాజీ తెలుగు యువత అధ్యక్షడు లోకేష్ ,గౌడ సంఘం అధ్యక్షులు శ్రీశైలం రమణ, బండ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షడు సాంబ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్షణకాలపు ఏమరుపాటు ప్రాణాలు బలి తీసుకుంటుంది

## ఎంవిఐ వరప్రసాద్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా మెలగాలని, క్షణకాలం ఏమరుపాటు వహించిన తనతోపాటు తోటి ప్రయాణికులు జీవితాలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని, జీవనాధారం ప్రాణాంతకం కాకుండా నడుచుకోవాలని ఎం విఐ వరప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక వాహన యజమానులు, డ్రైవర్లు, ప్రయాణికులు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాల కారణంగా ప్రతి ఏటా వందలాది మంది మృతి చెందుతున్నారని, వేలాదిమంది దివ్యాంగులవుతున్నారన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు కట్టిన చట్టాలు అమలు చేస్తోందన్నారు. అతి వేగం, అధిక లోడు, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం దగ్గర కారణాల వలన రహదారి ప్రమాదాలు నెలకొంటున్నాయన్నారు. వీటి నివారణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరుల సైతం పాటించేలా నడుచుకోవాలన్నారు, విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లు తమ కుటుంబంతోపాటు, ప్రయాణికుల కుటుంబాల భద్రతను ఎల్లవేళలా గుర్తించుకోవాలి సూచించారు. సరియైన శిక్షణ, వయస్సు, అర్హత కలిగి ఉండాలని వాహనాలు సైతం కండిషన్లో ఉండాలని వాటికి సంబంధించిన రికార్డు లను కలిగి ఉండాలని విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవిం చి వాహనం నడిపి అనుకోని ప్రమాదాలు ఎదురైన సమయంలో మెదడు సకాలంలో స్పందించక నష్టపోవాల్సి వస్తుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. రహదారి ప్రమాదాల లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సకాలంలో ఆసుపత్రులకు తరలించి వైద్యం అందటానికి సాయం చేయాలని అట్టివారికి ప్రభుత్వం గుర్తింపు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ప్రస్తుతం చలి కాలంలో పొగ మంచు కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జాతీయ రహదారిపై డ్రైవర్లు, వాహన యజమానులతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ ఏఎస్ఐ నాగభూషణం, ఇస్మాయిల్, రవాణా శాఖ సిబ్బంది, కొట్టాల శ్రీరాములు, నాగేంద్ర, గురు. వాహన డ్రైవర్లు యజమానులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యం, మార్కెట్ యాడ్‌లో

# కందుల కొనుగోలు కేంద్రం

### మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మిదేవి రమేష్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మదేవి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం రైతులకు న్యాయమైన ధరలు కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన కందులకు మధ్యవర్తుల దోపిడీ లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు జరగాలని ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. కళ్యాణదుర్గం, పరిసర ప్రాంతాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతుల దూరప్రాంతాలకు వెళ్లకుండా, తమ పంటను స్థానికంగానే విక్రయించుకునే అవకాశం కలిగిందని తెలియజేశారు. రైతులకు సరైన తూకం, పారదర్శకత,లావాదేవీలు, తక్షణ చెల్లింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీనివాసులు, సిబ్బంది ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కుబేర యాదవ్ స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు సంక్షమానికి మార్కెట్ యాడ్ చైర్మన్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పలువురు అభినందనలు తెలియజేశారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆటో, ద్విచక్ర వాహన దారులు రోడ్డుకు అడ్డంగా ఇష్టానుసారంగా వాహనాలు నిలుపు తున్నారని, ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చెన్నయ్య హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో ఓబిఆర్ రహదారి ,మెయిన్ బజార్ నందు తమ సిబ్బందితో తిరుగు తూ పలువురి ఆటో, ద్విచక్ర వాహనదారులకు హెచ్చరించారు. అలాగే రోడ్డుకు అడ్డం గా దుకాణదారులు ముంగిట ద్విచక్ర వాహనాలు ఉంచితే వాళ్లపై చర్యలు తీసుకుంటామన్నారు. హొటల్ వారు రోడ్డు నందు వ్యర్థ పదార్థాలు హొటల్ లో శుభ్రపరచిన నీరును వదులుతున్నారని పలువురు తమ దృష్టికి తీసుకొచ్చారని, హొటల్ వారు రోడ్ల పైన నీరు వేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖనిజ నిక్షేపాలకై హెలికాప్టర్‌తో ఏరియల్ సర్వే



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలోని మలక వేముల గ్రామ పంచాయతీ ఎనుములవారిపల్లి సమీపాన దేవర బాయి, వెలిగొండ రాయుడు స్వామి, లైలమ్మకొండ, పుట్టదిండు గంగమ్మ, నీటిదొన, తెల్ల కొండ పరిసర కొండ ప్రాంతాల నుండి లక్కసముద్రం మధ్య ప్రాంతంలో శనివారం ఖనిజ, నిక్షపాల గురించి హెలికాప్టర్ ద్వారా అతి సమీపం లో ట్రయిల్ నిర్వహించడం జరుగుతోంది. ఈ ప్రాంతంలో అతి పురాతనమైన వెలికొండ రాయుడు స్వామి అనే గుడి ఉండడం వలన ప్రజల కు పలు సందేహాలు రేకేత్తిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా అతి సమీపంలో హెలికాప్టర్ ద్వారా కనీసం 20,25 సార్లు రౌండ్స్ వెలికొండ రాయుడు స్వామి గుడి ప్రాంతం మీద ఏరియల్ సర్వే ట్రయిల్ నిర్వహించడం జరుగుతోంది.



## నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిధిలో మల్లాపురం మల్లాపురం గ్రామ సమీపంలో కొండలో కొలువైన నరసింహ స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి గంగాభిషేకం తైలాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే మంగళహారతులు అందించారు తదనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండే మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక ప్రాంతం బళ్ళారి నుండి భక్తాదులో పెద్ద ఎత్తున హాజరైనారు.

## వినూత్న పద్ధతిలో విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయిని క్రిష్ణవేణి



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని కాళసముద్రం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న దుర్గం క్రిష్ణవేణి తన తరగతి విద్యార్థులకు వినూత్నమైన పద్దతులలో విద్యా భోదన చేస్తూ వారిని చదువు లో ఉన్నతంగా రాణిస్తున్నారు. పిల్లలకు పుస్తకాలలో,బ్లాక్ బోర్డులలో చెప్పెపాఠల తో పాటు సులువుగా అమ్మ భాషలో అర్ధమయ్యేలా చార్టులలో బొమ్మలతో మ్యాథ్ మాటిక్స్, ఫిజికల్, న్యాచురల్ సైన్స్, పరిసరాల విజ్ఞణము తో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతపై బొమ్మ లతో వివరిస్తున్నారు. తన తరగతి గదిని మొత్తం బొమ్మలతో నింపివేశారు. తరగతి గదిలో విద్యార్థికి ఎక్కడ చూచిన నూ ఏదో ఒక అంశం పైన నేర్చుకోవాలనే తపన ను సృష్టించారు. క్రిష్ణ వేణి ఈ టీచర్ కృషికి బాసటగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబా నల్లా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునే నాయక్ లు అన్ని రంగాలలో ఆమేను పోత్సహిస్తున్నారు. ఇప్పటివరకు నాలుగుసార్లు మండల పరిధిలో ఉత్తమ టీచర్ అవార్డు పొందిన టీచర్ క్రిష్ణవేణి కృషికి జిల్లా, రాష్ట్ర అవార్డు రావాలని కోరుకుందాం.



## ముమ్మరంగా వేమన జయంతి వేడుకల ఏర్పాట్లు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారు పల్లి వద్ద ప్రజాకవి యోగివేమన జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 19న నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మండల అధికారులు, నాయకులు ముమ్మరంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలయం యొక్క పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను ముమ్మరంగా సాగిస్తూ, పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించిన రాష్ట్ర నలుమూలల యోగివేమన కీర్తిని చాటి చెప్పేందుకు స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపి, అధికారులు దగ్గరుండి ఏర్పాట్లను పెద్ద ఎత్తున ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ డిప్యూటీ, ఎంపీడీఓ సునీతమ్మ, మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్, డీలర్ కేశవరెడ్డి,బూత్ కన్వీనర్ నరసింహులు, వేణుగోపాల్ రెడ్డి, దాసిరెడ్డి, ఆంజనేయులు, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## కోడిపల్లిలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం

**లేపాక్ష మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల కోడిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం జరిగింది అయ్యప్ప స్వామి మాలదరణ వేసిన అయ్యప్ప భక్తులు 45 రోజుల నుండి భక్తిశ్రద్ధలతో గ్రామంలోని శివాలయం లో పూజలు నిర్వహించారు, శబరిమలైలో అయ్యప్ప స్వామి దర్శనార్థం భక్తులు శనివారం నాడు వెళ్లడం జరిగింది , ఇరుముడి కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, స్టోర్ డీలర్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు బాలాజీ, ఆకులప్ప, ఆ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే సునీత



రామగిరి మేజర్ న్యూస్ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం రోజు పలు చోట్ల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం రామగిరి మండలంలోని వెంకటాపురం క్యాంప్ కార్యాలయం, రామినేపల్లితో పాటు అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. వారితో ఓపిగ్గా మాట్లాడుతూ అధికారులను అక్కడికక్కడే ఆదేశించి కొన్ని సమస్యలు పరిష్కరించారు. రామినేపల్లి లో అంగన్వాడీ, కమ్యూనిటీ భవనాలు, కందుకూరు జంగాలపల్లి రోడ్డుతో పాటు కొంతమంది వారి గ్రామాల్లో రోడ్లు, భూ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగాల అంశం, పుల్లలరేవు లో దేవస్థానం వద్ద కమ్యూనిటీ భవనం నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిన్నింటిపై సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలోనే వాటిని చేపడతామని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ సుధాకర్ బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ తదితర టిడిపి నాయకులు

# ధర్మవరంలో మంత్రి సత్య కుమార్‌చే సంక్రాంతి సంబరాలు

**- 14 15న సాంస్కృతిక మహోత్సవాలు,ముగ్గులపోటీలు**
**- సినీ నటుడు సాయి కుమార్, గజల్ శ్రీనివాస్ రాక**
**- కాలేజీ మైదానంలో ప్రత్యేక ఏర్పాట్లు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మన సంస్కృతి -- మన భవిష్యత్ అన్న సంకల్పంతో రాష్ట్ర వైద్య ఢ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జనవరి 14 మరియు 15 తేదీల్లో ధర్మవరం పట్టణం కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు హరీష్ బాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు సాయి కుమార్, ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్, మరికొందరు ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. ఈ వేడుకలో వీరు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతుందన్నారు. ఈ సందర్భంగా గాలిపటాల పోటీలు, గోలీలు, బొంగరాలు వంటి సంప్రదాయ ఆటలు, జిల్లా కోడి ప్రదర్శనలు, గంగిరెద్దులు, హరిదాసు వంటి ప్రజా కళారూపాలు, ముగ్గుల పోటీలు, పల్లెటూరు ప్రత్యేక పిండి వంటల ప్రదర్శనలు నిర్వహించబడతాయని వివరించారు. ఈ అన్ని కార్యక్రమాలు నేటి తరానికి మన సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడంతో పాటు గ్రామీణ కళాకారులు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేలా రూపొందించబడినవని తెలిపారు. సంక్రాంతి సంబరాలు కేవలం పండుగగా మాత్రమే కాకుండా, మన సంస్కృతి, పరంపరలను రాబోయే తరాలకు అందించే ఒక సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కావున ధర్మవరం పట్టణం మరియు నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొని ఈ మహత్తర సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మన సంస్కృతి పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని హరీష్ బాబు విజ్ఞప్తి చేశారు.

## సీ.బండమీదపల్లి

# గ్రామంలో విషాదం..

**విషపు ద్రావణం తాగి 60 గొర్రెలు మృతి**
**నష్టపోయిన గొర్రెల కాపర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటాం...ఎమ్మెల్యే శ్రావణిశ్రీ**
**గొర్రెల కాపర్ల కుటుంబాలను పరామర్శించిన టిడిపి నాయకులు**





శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం సీ.బండమీదపల్లి గ్రామంలో వెంకట రమణకు చెందిన గొర్రెల మంద ఓ రైతు పొలంలో మేపుతుండగా ఆ రైతు పంట పొలానికి పిచికారి చేయడానికి బకెట్లలో మందులు కలుపుకొని బోరు వద్ద ఉంచంగా ఆ విషపు ద్రావణం తాగి దాదాపు 60 నుండి 70 గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు. నరసింహ, రాజశేఖర్,రాధాకృష్ణ, అకులప్ప, వెంకటరమణకు చెందిన గొర్రెలు దాదాపు 70 గొర్రెలు మృతి చెందా యని మరికొన్ని విషమ పరిస్థితిలో ఉన్నట్లు వారు తెలియజేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్పందించారు.నష్టపోయిన గొర్రెల కాపర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని హామినిచ్చారు.వెంటనే పశువైద్య అధికారి పద్మనాభం పంపించినట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు గొర్రెల కాపరుల కుటుంబాలను పరామర్శించినట్లు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్,చెరువు ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,టిడిపి నాయకుడు జయరాముడు తెలియజేశారు.గొర్రెల కాపర్లను పరామర్శించిన టిడిపి మండల కన్వీనర్...:నష్టపోయిన గొర్రెల కాపర్లకు అండగా నిలుస్తామని టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు తెలియజేశారు.మండల పరిధిలోని సీ. బండమీదపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరుల గొర్రెలు విషపు నీరు తాగి గొర్రెలు మృతి చెందాయని వాటిని పరామర్శించినట్లు టిడిపి మండల కన్వీనర్ మారుతి నాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనారాయణ,మాజీ మండల కన్వీనర్ అమ్మలదిన్నె చితంబరి దొర,చెన్నయ్య,ప్రతాప్ తెలియజేశారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని టౌన్ బ్రాంచ్ లోని కేశవ నగర్ లో గల వంశీకృష్ణ నోబుల్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా స్కూలు నిర్వాహకులు బీరే గోపాలకృష్ణ, కరెస్పాండెంట్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు రంగవల్లి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ సృజనాత్మకతను అందమైన రంగురంగుల రూపాల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. తల్లిదండ్రుల సహకారం గురువుల మార్గదర్శనముతో చిన్నారుల హృదయాల్లో హిందూ సాంప్రదాయాలపై ప్రేమను నాటిన మధుర క్షణాలకు వేదికగా నిలిచింది.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**-ఈఆర్డీఓ అశోక్ నాయక్**



చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్ గ్రామ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో అభినంద నీయమని ఈఆర్డీఓ అశోక్ నాయక్ కొనియాడారు. చెన్నై కొత్తపల్లి పంచాయతీ కార్యాల యంలో పంచాయతీ సెక్రెటరీ అశోక్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం మరియు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ, సమాజం ఆరోగ్యంగా ఉండటానికి నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం మన బాధ్యత అని అన్నారు. పంచాయతీ సెక్రెటరీ అశోక్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలిపారు. అనంతరం కార్మికులకు దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు. వైద్యులు కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీ మారెమ్మ గుడిలో ముగ్గులు పోటీలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పంచాయతీ గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో శ్రీ మారెమ్మ దేవాలయం నందు ఏకల్ అభియాన్ మాధ్యమంగా వివేకానంద జయంతిని పురస్కరించుకుని ముగ్గులు పోటిలు మరియు ఆటల పోటీలు నిర్వహించారు. ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి మన సాంప్రదాయంలో భాగంగా ఈ పోటీ నిర్వహించారు. ఏకల్ అభియాన్ గ్రామోత్తన్ లో టైలరింగ్ కంప్యూటర్ శిక్షణ తీసుకుంటున్న మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామాల్లో నిరుద్యోగ యువతీ యువకులను చేర దీసి వారికి మూడు నెలల శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ ఇవ్వడం ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది ఈ శిక్షణలో భాగంగానే ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల సంచ్ సమితి అధ్యక్షులు రాజారెడ్డి మారెమ్మ దేవి, ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ దేవీ స్వామి, రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కో ఆర్డినేటర్ గురివిరెడ్డి, కంప్యూటర్ ట్రైనర్ శ్రీనాథ్, టైలరింగ్ ట్రైనర్ కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు భాను ప్రకాషులు వేదమంత్రాల, భక్తాదుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ పూలమాలలతో టెంకాయ, అరటి పట్టలతో స్వామి, అమ్మవారిని అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి అలంకరణ సేవాకర్తలుగా పల్లపు శ్రీనివాసులు, ఆలయ అడహక్ ఛైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు వ్యవహరించడం జరిగిందని వారు తెలిపారు. మొత్తం మీద వందల సంఖ్యలో భక్తాదులు స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్ల పట్ల భక్తాదులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆలయ కమిటీ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వచ్ఛ సంక్రాంతి.. స్వచ్ఛ గ్రామ పంచాయతీ

-స్వచ్ఛ కార్మికుల సేవలు మరువలేనివి
-జిల్లా పంచాయతీ అధికారి సమత



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పంచాయతీ అధికారి సమత నల్లమాడలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగానే జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ స్వచ్ఛ సేవ కార్మికులు చేస్తున్న పనులు వెలకట్టలేనివి ఆమె సూచించారు. అంతే కాకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం పరిశుభ్రతను పాటించడం లో వారి పాత్ర తెలిపారు. నల్లమాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ రమావత్ భారతి, ఈఓఆర్డి అబ్దుల్ మునాఫ్, డిపిటిసి అధికారి విశ్వనాథ్ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ దాదా సాహెబ్ పాల్గొన్నారు. సందర్భంగా పలువురు నాయకులు పాల్గొని ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పంచా యతీ రాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో గ్రామ పంచాయతీల అభివృద్ధితో రాష్ట్రం, దేశం అభివృద్ధి అభివృద్ధి చెందుతుందని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ఏర్పాటుచేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించారని తెలిపారు. ముఖ్యంగా స్వచ్ఛ సంక్రాంతి.. ప్రత్యేక గ్రామసభ, పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు చేయూతనిస్తూ వారికి ప్రజలు పొడి చెత్తను తడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, పారిశుద్ధ కార్మికులు సేకరించిన చెత్తతో స్వచ్ఛ సేవాకేంద్రంలో వాటి నిలువు చేసి వాటి ద్వారా సేంద్రియ ఎరువులు తయారు రైతులకు తక్కువ ధరతో కేజీ రూ.5 వంతెన విక్రయించడం జరుగుతుందని , ఇంకుడు గుంతలు, అధికారులు నాయకులు ప్రజల భాగస్వామ్యముతో మొక్కలు నాటి కార్యక్రమాలు జరగాలని, తరచు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. అదే విధంగా దొన్నికోట గ్రామ సర్పంచ్ రాగినేని సరస్వతి సింగల్ విండో డైరెక్టర్ వైసీ గంగులప్ప పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులను పూలమాలలు వేసి దృశ్యాలులతో సన్మానించారు. అదే విధంగా వేళ్ళ మద్దిలో పంచాయతీ కార్యదర్శి నారాయణ నాయక్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను అందజేశారు. విశ్రాంత్ ఉపాధ్యాయుడు కనుముక్కల లక్ష్మన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథ్ రెడ్డి పుట్ల రవీంద్ర, జిల్లా కార్యదర్శి అబ్బాస్ ఖాన్, మహిళా సంఘం నాయకురాలు వనజ, నాగేంద్ర, నరసింహులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలి

– ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన స్కూల్ టీచర్స్ అసోసియేషన్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలంటే వెంటనే 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి టి. పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి లలితమ్మ ఆవిష్క రించారు. ఈసందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ 12వ పీఆర్సీ గడువు 2023 జూన్‌తో ముగి సినా, జులై 1 నుంచి అమలు కావాల్సిన పన్నెండవ పీఆర్సీ ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు.రెండున్నర సంవత్సరాలు గడిచినా పీఆర్సీ కమిషన్‌ను కూడా నియమించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికే మూడు డీఏలు పెండింగ్‌లో ఉండగా, జనవరి నుంచి మరో డీఏ రావాల్సి ఉందని తెలిపారు. సకాలంలో పీఆర్సీ, డీఏలు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులు,ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పూర్వపు విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ కలయిక




**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రం కూడేరులోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 1996 సంవత్సరం, 2001 కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగానిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి అలనాటి ఉపాధ్యాయులు, టీచర్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వా విద్యార్థులు కలయికతో అలనాటి చదువుకునే సమయంలో వారి జ్ఞాపకాలను ఒకరినొకరు గుర్తు చేసుకుంటూ ఒక పండగ వాతావరణం లాగా సంతోషపడ్డారు. విద్యార్థుల గురువుగారైన, ఉపాధ్యాయులు సి చలమయ్య నాయుడు, ఎస్ రాంభూపాల్ రెడ్డి, వై.వి మల్లికార్జున, వి శ్రీనివాసులు, బి మంజుల వాణి, కె ఎస్ వసుంధర, సి పద్మప్రియ, కాశమ్మ,విజయ్ కుమారి తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులుగా మాకు విద్యను బోధించి, వివేకం విజ్ఞానం బోధించి,క్రమశిక్షణ కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించి మా జీవితాలకు సరైన అర్థాన్నిచ్చి సుశిచ్చతలైన పౌరులుగా దేశానికి అందించి విద్య సేవకు అంకితమైన గురువులతో సమానమైన టీచర్లకు పాదాభివందనాలు చేస్తూ నమస్కరించారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగినది. అలనాటి పూర్వ విద్యార్థులు మంచి చదువులతో, ఉపాధ్యాయులు గాను, సాఫ్ట్వేర్ ఇంజనీర్, ప్రజా ప్రతినిధులు గాను, కానిస్టేబుల్, అంగనవాడి టీచర్లు ఆయాల గాను, రైతులగా వారు వారు చేస్తున్నటువంటి సంసార జీవితాల గురించి ఒకరు ఒకరు ప్రేమ ఆప్యాయతగా పలకరించుకోవడంతో సంతోషముగా ఒకరినొకరు వీడుకోలు చెప్పుకుంటూ సమావేశాన్ని ముగించారు..

# ఆర్థిక సాయం అందజేసిన డి.కె బాబు



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపుల పంచాయతీ ఎగువనిగ్గిడి దళితవాడకు చెందిన వెంకటప్ప అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ తలుపుల మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డీకే బాబు) పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చింతకుంట కృష్ణారెడ్డి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ శనివారం తన కార్యాలయంలో నందు ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో మాజీ యూత్ కన్వీనర్ ఉత్త రెడ్డి, మౌలా, శ్రీనాథ్, గంగాధర, ప్రకాష్ నగర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# ధనియాని చెరువులో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలం ధనియానిచెరువు గ్రామము నందు శనివారం స్వచ్ఛ సంక్రాంతి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామంలో గతవారం నుండి అన్ని గ్రామాల్లో చెత్తను సేకరించి ఎస్డబ్ల్యూ యుపిసి షెడ్డు నందు నింపడం జరిగింది. ఈఓఆర్డి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇంటింటా చెత్త సేకరణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. శనివారం గ్రామంలో స్వచ్ఛ ధనియాలు చెరువు పేరుతో బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రజాప్రతినిధులకు ఈ స్వచ్ఛ సంక్రాంతి, చెత్త రహిత గ్రామాలు గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ పనివారలైన క్లాప్ మిత్రలు కు పిపిఈ కిట్లు, ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున బియ్యం గ్రామ పంచాయతీ తరపున అందజేయడం జరిగింది. ఇకనుంచి ప్రతిరోజు ప్రతి గ్రామాన్ని సందర్శించి ఎక్కడైతే చెత్త పుడతాదో అక్కడ ప్రతి రోజు క్లీన్ చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సచివాల య సిబ్బంది డిప్యూటీ ఎంపీడీవో దేవదర్శన్ రెడ్డి ఈఓఆర్ డి మాధవరెడ్డి గ్రామ నాయకులు రెడ్డప్ప, హనుమంత రెడ్డి, మహమ్మద్ రఫీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పల్లె సింధూరమ్మ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన నల్లమాడ ఎస్ఐ

- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి...
- ఎస్ఐ సతీష్ కుమార్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్లె సింధూర రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని శనివారం ఎస్సై సతీష్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యంగా క్రీడాకారులకు సంక్రాంతి సెలవుల ఉండడం వలన క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనడానికి అవకాశం ఉండటం, చేత పుట్టపర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజు రెడ్డి, నల్లమాడ యువత నిర్వహిస్తున్న పల్లె సింధూరమ్మ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ను టాస్ వేసి నల్లమాడ ఎస్ఐ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఎస్ ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి తో ఆడాలి క్రికెట్ క్రీడాకారులకు సూచిం చారు. టోర్నమెంట్ నిర్వాహకులు కోట్ల మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్లో పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలోని 40 జట్లు పాల్గొంటున్నాయని, విన్నర్ జట్టుకు రూ.20,116లు, ట్రోఫీ, రన్నర్ జట్టుకు రూ 10,116, ట్రోఫీ, మూడో బహుమతిగా క్రికెట్ కప్పు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ ఈ నెల 18 న ఫైనల్ మ్యాచ్ జరగనుంది, విజేత లకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం జరుగుతుంది. టోర్నమెంట్ లో భాగంగా మొదటి రోజు ఇనగలూరు వర్సెస్ ఎనుములపల్లి జట్లు తలపడగా ఇనగలూరు జట్టు విజయం సాధించింది. సంస్కృతీ కాలేజ్ వర్సెస్ బుక్కపట్నం జట్లు తలపడగా బుక్కపట్నం జట్టు విజయం సాధించింది. గొల్లవారి పల్లి వర్సెస్ నిలువు రాతి పల్లి జట్లు తలపడగా నిలువు రాతి పల్లి జట్టు విజయం సాధించింది. కేశాపురం వర్సెస్ మైళ్ల కుంట్ల క్రాస్ జట్లు తలపడగా మైళ్లకుంట్ల క్రాస్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# కాలువలో పడి విద్యార్థి మృతి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాయదుర్గంలోని పిఎస్ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నితిన్ 16 సంవత్సరాల విద్యార్థి భైరవణ తిప్ప ప్రాజెక్టు కుడి కాలువలు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో కపటలింగనపల్లికి గ్రామానికి చెందిన ఈ విద్యార్థి సెలవులు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి ట్రాక్టర్ పనికి వెళ్లాడు ప్రయాణంలో డాక్టర్ అదుపుతప్పి కాలువలో పడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని రహదారుల, భవనాల అతిథి గృహంలో శనివారం జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షులు బి నరసారెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఉత్తమ శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్య, వైద్య, ఆరోగ్య, పర్యావరణ రంగాల్లో విశేష కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆర్ హరి ప్రసాద్, జెవివి నాయకులు సుబ్బారెడ్డి చిన్నారావు, వీరస్వామి, గౌస్ లాజం పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకుంటున్నాం : మంత్రి సవిత

**పెండింగ్ రోడ్లకు శాశ్వత పరిష్కారం**
**అభివృద్ధిపై వైసీపీకి బహిరంగ సవాల్**
**రూ.5కోట్ల15లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులు...**
**ప్రారంభించిన మంత్రి సవిత**





రొద్దం, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు తమ పార్టీ ఉనికి కోసమే చౌకబారు విమర్శలు చేస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. రొద్దం మండలం కల్లుకుంట క్రాస్ నుంచి పెద్దగువ్వల పల్లి గ్రామం వరకు రూ.75లక్షల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డు, అలాగే నల్లూరు గ్రామం నుంచి కల్లుకుంట గ్రామానికి వెళ్లే మార్గంలో పెన్నా నదిపై రూ.4కోట్ల40లక్షల వ్యయంతో నిర్మించిన కాజ్‌వేను మంత్రి సవిత ప్రారంభించారు. మొత్తం రూ.5కోట్ల15లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజ్‌వే ప్రారంభంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి సవితకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఈ గ్రామానికి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే భూమి పూజ చేసి, కేవలం 10నెలల వ్యవధిలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో దశాబ్దాలుగా నిలిచిపోయిన రోడ్లను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మరిన్ని రోడ్లకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత వైసీపీ నాయకులకు బహిరంగ సవాల్ విసిరారు. "వైసీపీ నాయకులకు దమ్ముంటే రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి. అధికార పార్టీపై చేస్తున్న విమర్శలు వారి రాజకీయ ఉనికి కోసమే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో వలస పక్షుల్లా వచ్చి పోయే నాయకులను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సి. ఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహ స్వామి వారి మూలమూర్తికి విశేష పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. సతీ సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి స్వామి వారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## కూటమిపాలనలో ప్రతి రైతును ఆదుకునే ప్రయత్నం జరుగుతోంది

**-వైసీపీ హయాంలో రైతులకు**
**ఏమి న్యాయం చేశారో చెప్పాలి**
**-కందుల కొనుగోలు కేంద్రం**
**ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** తెదేపా కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి రైతును ఆదుకునే ప్రయత్నం జరుగుతోంది అని వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఏమి న్యాయం చేశారో చెప్పాలని ఎమ్మెల్యే పరిటాల సునీత డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని రామినేపల్లి గ్రామంలో ఆమె కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసన్నారు. వేరుసెనగ, కంది రైతులు నష్టపోతే ఏం పరిహారం ఇచ్చారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొన్ని చోట్ల రైతులకు ధరలు లేక నష్టపోతే.. అందుకు మద్దతు ధరలు కూడా ఇస్తున్నట్టు తెలిపారు. రూ. 8వేలతో మార్క్ ఫెడ్ ద్వారా కందులను కొనుగోలు చేస్తున్నామన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఎవరూ ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు కూడా ఎమ్మెల్యే సునీత సూచించారు. వ్యవసాయశాఖల అధికారులు, రైతులు, రాప్తాడు, బుక్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) క్యాలెండర్లను ఆయా అధ్యక్షులతో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవి , మార్క్ఫెడ్ డి ఎం పిన్నేశ్వరి ,డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశం , సహకార సంఘం అధ్యక్షులు గోపాల్, బ్రహ్మానందరెడ్డి, మండల కన్వీనర్ పంపు కొండప్ప , వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య , తెదేపా నాయకులు గంగలకుంట రమణ , డిష్ వెంకటరాము,సర్పంచులు తిరుపాల్, ఉజ్జినప్ప ,ఎంపిటిసి జాఫర్ ,క్లస్టర్ భోగినేపల్లి రాము , సాకే జయరాముడు తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు .

## జానపద గీతాలు పాడటంలో ఉత్తమ అవార్డు పొందిన సోమిశెట్టి సరళ




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన జానపద గీతాల కళాకారుని సోమిశెట్టి సరళ గల్ఫ్ దేశంలోని ఖతార్ అనే దేశం దేశంలో తెలుగు కళా వేదిక యందు ఈ నెల 8వ తేదీన స్థానిక డిపిఎస్ మోడ్రన్ ఇండియన్ స్కూల్లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ప్రత్యేక ఆహ్వానమందుకొని తనదైన శైలిలో జానపద గీతాలు పాడి అవార్డు అందుకున్నారు. తనదైన ప్రత్యేక శైలిలో జానపదగీతాలు పాడి అక్కడి తెలుగువారి హృదయాలను దోచుకున్నారు. ఖతార్ ఆంధ్ర కళా వేదిక సంస్థ అధ్యక్షులు గొట్టిపాటి రమణయ్య ఉపాధ్యక్షులు జికె దొర జనరల్ సెక్రటరీ సౌమ్య కాంతేటి వీరి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సరళకు ఇది 4వ అంతర్జాతీయ ప్రదర్శన కావడం గమనార్హం. ఈ వేడుకలో సరళ తో పాటుగా గాయకులు మాళవిక, కృష్ణ చైతన్య, జాన్, ప్రముఖ నృత్య దర్శకులైన సత్య మాస్టర్ తన బృందంతో పాల్గొన్నారు. అలాగే ప్రముఖ సినీ నటుడు పృధ్వి కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రాయోజిత కర్తగా భారతదేశానికి చెందిన రాజేంద్ర అగ్రిఫామ్స్ అధినేత కొడాలి రాజేంద్ర సరళను ప్రత్యేకంగా అభినందించారు. ఎవరు అందుకోవడం పట్ల శ్రీ సత్యసాయి జిల్లా అభిమానులు, మిత్ర బృందం, వివిధ స్వచ్ఛంద సేవా ప్రతినిధులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తాడిమర్రిలో ఘనంగా 'స్వచ్ఛ సంక్రాంతి'

**పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం**



తాడిమర్రి, మేజర్ న్యూస్ ;- మండల కేంద్రమైన తాడిమర్రి గ్రామ పంచాయతీలో 'స్వచ్ఛ సంక్రాంతి' కార్యక్రమం శనివారం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలను అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు.'స్వచ్ఛ తాడిమర్రి' స్వాగత బోర్డు ఆవిష్కరణ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ తాడిమర్రి' స్వాగత బోర్డును అధికారులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రంగారావు గారు మాట్లాడుతూ.. పండుగ వేళ గ్రామం కళకళలాడాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెత్తను నిర్దేశించిన చోటే వేయాలని, స్వచ్ఛతను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.పారిశుద్ధ్య కార్మికులకు 'సంక్రాంతి కానుక'గ్రామ శుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. వారికి సంక్రాంతి కానుకలను అందజేసి, వారి సేవలను కొనియాడారు."గ్రామ ప్రజల ఆరోగ్యం పారిశుద్ధ్య కార్మికుల చేతుల్లోనే ఉంది. వారి శ్రమను గుర్తించి గౌరవించుకోవడం మనందరి బాధ్యత." అని సర్పంచ్ బండారు బాలమ్మ గారు పేర్కొన్నారు.ఈ విజయవంతమైన కార్యక్రమంలో కింది ప్రముఖులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు: ఎంపీడీవో: వెంకట రంగారావు డిప్యూటీ ఎంపీడీవో: విజయ శేఖర్ నాయుడు గ్రామ సర్పంచ్: బండారు బాలమ్మ గారు పంచాయతీ కార్యదర్శి: రిజ్వానా బేగం సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు.గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సంక్రాంతి పండుగను స్వచ్ఛతతో జరుపుకోవాలనే తాడిమర్రి పంచాయతీ నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.





# ఉషోదయాన ఆకట్టుకున్న రంగుల ప్రవల్లిక

- భారత సంస్కృతిని మేళవించి విద్యార్థినుల సంక్రాంతి శోభ
- అలరించిన ముగ్గుల పోటీ
- సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం సంక్రాంతి
- కరస్పాండెంట్ చాంద్ బాషా

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: భారతీయ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతిరూపంగా నిలుస్తున్న ఉషోదయ పాఠశాలలో రంగుల ప్రవల్లికతో సంక్రాంతి శోభ తహతహలాడుతోంది. మేము చిన్నారులైతేనే భారతీయ సంస్కృతిని తల్లిదండ్రుల నుంచి పునికిపుచ్చుకున్నామని నిరూపించారు. ఇంకా సంక్రాంతి పండుగ ఐదు రోజులు ఉండగానే ఆ పాఠశాలలో సంక్రాంతి శోభ కాంతివంతంగా సాగింది. ఆ పాఠశాల కరస్పాండెంట్ చాంద్ బాషా ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలు పలువురిని అబ్బురుపరిచేలా చేసింది. పాఠశాలలోని విద్యార్థినిలు సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొని సాంప్రదాయ రీతిలో వేసిన ముగ్గులు పలువురిన విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికీ పాఠశాల కరెస్పాండంట్ ఎస్. చాం ద్ బాషా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పాఠశాల హెడమాస్టర్ పి. నాగ భూషణం ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్ మరియు ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **బహుమతులు అందుకున్న విద్యార్థినులు వీరే....** ఉషోదయ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు సాక్ష్యంగా ముగ్గులు వేసి తమ ప్రతిపను చాటుకున్నారు. ఇందులో పలువురు ఉత్తమ బహుమతులు వరించాయి. సీనియర్స్ లో ప్రథమ బహుమతి కుసుమ,వర్షిత ద్వితీయ బహుమతి, లక్ష్మదేవి నందిని.తృతియ బహుమతి కీర్తన,యాస్మిన్. జూనియర్స్ లో మొదటి బహుమతి కీర్తన కవిత, ద్వితీయ బహుమతి సాయివైష్ణవి, లోక్షత తృతీయ బహుమతి కారుణ్యరామ్, ఆదర్స్ అందుకున్నారు.

# దళారుల బెడద లేకుండా నేరుగా ప్రభుత్వం కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అభినందనీయం ..

రైతుల సంక్షమమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం..
గ్రామ కమిటీ అధ్యక్షడు విశ్వనాథ్ యాదవ్



రామగిరి మేజర్ న్యూస్: టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షమమే లక్ష్యంగా పనిచేస్తుందని రామగిరి మండల గ్రామ కమిటీ అధ్యక్షడు విశ్వనాథ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం రామగిరి మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని దళారుల బెడద లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను విక్రయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షడు విశ్వనాథ్ యాదవ్ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీ జన సంఘం రాజీ లేని పోరాటాలు

-- రాష్ట్ర ఇంచార్జ్ మల్యావంతం రాంప్రసాద్
- ధర్మవరం డివిజన్ అధ్యక్షుడిగా సంఘాల శ్రీనివాసులు నియామకం



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ఎస్సీ జన సంఘం మహిళలు దళితులు పేద వర్గాల సాధన కు రాజీలేని పోరాటం చేస్తుందని డాక్టర్ దాసగానిపల్లి కుల్లాయప్ప పేర్కొన్నారు. శనివారం ధర్మవరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ నూతన కమిటీని నియమించారు. ధర్మవరం డివిజన్ అధ్యక్షులుగా సంఘాల శ్రీనివాసుల్ని ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసగానిపల్లి కుళ్లాయప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా డాక్టర్ దాసగానిపల్లి కుళ్లాయప్ప మాట్లాడుతూ, ఎస్సీ జన సంఘం మహిళలు, దళితులు, పేద వర్గాల హక్కుల సాధన కోసం రాజీ లేని పోరాటాలు చేస్తోందని తెలిపారు. ప్రతి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సంఘం ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఇంచార్జ్ మల్యావంతం రాంప్రసాద్ మాట్లాడుతూ, సంఘాల శ్రీనివాసుల నియామకం ధర్మవరం డివిజన్‌లో ఎస్సీ జన సంఘాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఎస్సీ జన సంఘం చేపడుతున్న న్యాయ పోరాటాలకు తన సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర--కర్ణాటక ఇంచార్జ్ / వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప పాల్గొని నూతన డివిజన్ అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు. ధర్మవరం బిఎస్పి ఇన్చార్జి సాకే వినయ్ మద్దతు తెలిపారు ఆయన మాట్లాడుతూ, ఎస్సీ జన సంఘం ఉద్యమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షులు సాకే ఓంనాథ్, మండల ప్రధాన కార్యదర్శి కొండపాక ఓబులయ్య, కార్యదర్శి నిడిగల్లు ధను, గుమ్మాలగుంట నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిమ్మల శ్రీధర్ జన్మదిన వేడుకలు

భారీగా శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు, అభిమానులు




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల టీడీపీ యువ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని నిమ్మల శ్రీధర్ స్వగృహంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, డైరెక్టర్ లు నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, మాజీ వార్డు మెంబర్ శ్రీనివాసులు, అజ్మతుల్లా, ఉమర్ ఖాన్, అంజి, మహేంద్ర, అచ్యుత్ చౌదరి, రఫీ, గంగంపల్లి సుబహాన్, రోహిత్, ఖాజా పీర్, కలీమ్ ఖాన్, నరేంద్ర, మల్లేష్, దాదాపీర్, రామచంద్ర, లక్ష్మీపతి, కర్ణ, సోమశేఖర్, జనసేన సురేష్, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కారం

- క్యాలెండర్ ఆవిష్కరణలో కాకతీయ కమ్మ సంఘం



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: కాకతీయ కమ్మ కుల బాంధవుల ఐక్యమత్యంతో ఉంటే సమస్యల పరిష్కరించుకోవడానికి దోహదపడుతుందని కమ్మ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం ధర్మవరం పట్టణంలోని కాకతీయ కమ్మ సేవా సంఘం కార్యాలయంలో 2026 కాకతీయ కమ్మ సంఘం కాలమాన పట్టికను ధర్మవరం కమ్మ కులస్తులు అందరు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోనాదుల నాగశేషు, మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్న కమ్మ కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాంపురం శీన మాట్లాడుతూ మన కులస్తులందరూ ఐకమత్యంగా ఉండి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ సభ్యులు పాలడుగు సురేష్, దోనాదుల విజయ్ కుమార్, రాంపురం శీనా , రాయపాటి శివ, సిల్క్ హౌస్ సురేష్ , నల్ల పోతుల బొజ్జన్న , గోనుగుంట్ల ధనుంజయ చౌదరి , భీమనేని నారప్ప చౌదరి, వాటర్ ప్లాంట్ ఆదినారాయణ, అమరా రామానాయుడు , అజయ్ చౌదరి , ఇతర కమ్మ కులస్తులు విచ్చేశారు.

# సిపిఐ వంద సంవత్సరాల వేడుకలకు తరలిరండి



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :గుంతకల్లు సిపిఐ కార్యాలయంలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ గుంతకల్లు పట్టణ, మండల పార్టీలు, గుత్తి మండల పట్టణ పార్టీ పామిడి మండల పార్టీ పట్టణ మండల కార్యదర్శిలు సహాయ కార్యదర్శిలు శాఖ కార్యదర్శులు కమిటీ మెంబర్లు ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు హాజరవడం జరిగింది. ఈ సమావేశం సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కామ్రేడ్ బి. గోవింద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాల్యం నారాయణస్వామి గారు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కాలంలో దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళల మీద దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా గొంగటి రమేష్



**తాడిమర్రి మేజర్ న్యూస్ ;-** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మార్గదర్శకత్వంలో, అలాగే ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ సూచనలతో భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా పరిధిలో కీలక నియామకం జరిగింది. భాజపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి , రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుడ్లూరు అనిల్ , ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తల ఎల్లమ్మ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలానికి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షునిగా పిన్నదరి గ్రామానికి చెందిన గొంగటి రమేష్ ని నియమించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గొంగటి రమేష్ తన నియామక పత్రాన్ని రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుడ్లూరు అనిల్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు గొంగటి రమేష్ గారు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓబీసీ మోర్చా తాడిమర్రి మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అహర్నిశలు కష్టపడి పని చేస్తానని, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఓబీసీ వర్గాల సమస్యలపై పోరాటం చేస్తూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తానని ఆయన తెలిపారు. ఈ నియామకం ద్వారా తాడిమర్రి మండలంలో ఓబీసీ మోర్చా మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

# పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్

-చదువు ఆగకూడదు పేద విద్యార్థులకు అండగా బద్దే నాయక్

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. శనివారం పట్టణంలోని పలువురు విద్యార్థుల ఫీజులు చెల్లించడంతో పాటు, అన్నదాన కార్యక్రమానికి కూడా ట్రస్ట్ సహకారం అందించింది. కళ్యాణదుర్గం పట్టణం సిద్ధప్పవంక ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థిని భాగ్యశ్రీ అనంతపురంలోని ఆదర్శ నర్సింగ్ కళాశాలలో జి ఎన్ ఎం రెండో సంవత్సరం చదువుతోంది. ఫీజులు చెల్లించలేక నాలుగు నెలలుగా చదువుకు దూరమైన విషయం తెలుసుకున్న ట్రస్ట్, కళాశాల పేరు మీద రూ.17,000 చెక్కును అందజేసింది. అదే కళాశాలలో చదువుతున్న శెట్టూరు మండలం మాకొడికి గ్రామానికి చెందిన మల్లీశ్వరి ఫీజు కోసం రూ.18,000 చెక్కును అందజేశారు. ఆమె కోర్సు పూర్తయ్యే వరకు అయ్యే ఖర్చును ట్రస్ట్ భరిస్తుందని చైర్మన్ ప్రకటించారు.

కళ్యాణదుర్గం ఎస్సీ కాలనీకి చెందిన బి. హరీష్ ఇంటర్ పూర్తి చేసినప్పటికీ ఫీజు బకాయిల కారణంగా సర్టిఫికెట్లు అందలేదు. డిగ్రీ అడ్మిషన్ కోసం సర్టిఫికెట్లు అవసరమైన నేపథ్యంలో, కళాశాల పేరు మీద రూ.20,000 చెక్కును అందజేసి అతని ఉన్నత చదువులకు మార్గం సుగమం చేశారు. అలాగే కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి గ్రామంలో ఈ నెల 12న జరగనున్న జాతర సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి ట్రస్ట్ తరపున రూ.20,000 ఆర్థిక సాయాన్ని గ్రామ యువకులకు అందజేశారు. ఈ







కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి అబ్దుల్ వాహబ్, సభ్యులు తిప్పేస్వామి, రాము, చిరంజీవి, మహేష్, మురళి, చైతన్య, జోసెఫ్ కిషోర్, బేరిలా రాజు, కోడిపల్లి గ్రామ యువకుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాజరకల్లు సర్పంచ్ జన్మదిన వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని జాజర కల్లు గ్రామ సర్పంచ్, బీజేపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి 48 వ జన్మదిన వేడుకలు శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఉదయం నుంచి ఆయన అభిమానులు, మిత్రులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపి కే కోసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, సీనియర్ పాత్రికేయుడు మర్రి స్వామి,విలేకరి శివప్రసాద్, శుభాకాంక్షలు తెలిపారు..

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి ...

టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్



రామగిరి మేజర్ న్యూస్: సమాజ క్షమం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని రామగిరి మండల టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్ పేర్కొన్నారు .సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం కుంటిమద్ది సచివాలయ ఆవరణలో పంచాయతీ సెక్రెటరీ చంద్రకాంత్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం చేసి, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సమాజాన్ని రోగాల బారి నుండి రక్షస్తూ, పరిసరాల పరిశుభ్రత కోసం కష్టపడే కార్మికులకు తమ వంతుగా చిన్న సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. పండుగ పూట వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు జయచంద్ర నాయుడు, డీలర్ రఘురాములు ,జయప్ప, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# హనుమంత రెడ్డి వైకుంఠ సమారాధనలో పాల్గొని నివాళులర్పించిన మాజీ ఎంపీ



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్: క్లాస్-1 కాంట్రాక్టర్ దివంగత మోంతం హనుమంత రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమం శనివారం అనంతపురంలోని కేటీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా హనుమంత రెడ్డి చిత్రపటానికి తలారి రంగయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ కూడా పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమంత రెడ్డికి అంజలి ఘటించారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం... ప్రభాకర్ చౌదరి



రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి అనేక సంక్షమ పథకాలు అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా చేస్తోంది, మహాత్మా గాంధీజీ చెప్పినట్లు గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామాభివృద్ధి జరిగితే దేశం అభివృద్ధి జరిగినట్లే అని కూటమి ప్రభుత్వం దాన్ని అమలు చేస్తూ గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా చేస్తోంది అని టిడిపి సీనియర్ నాయకుడు పోలేపల్లి ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని పోలేపల్లి గ్రామంలో శనివారం పారిశుద్ధ కార్మికులకు చెత్తను వేసే ట్రాక్టర్లను అందజేయడం జరిగింది. అలాగే స్వచ్ఛ సంక్రాంతి లో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానించి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి ప్రవీణ్ బాబు ,పోలేపల్లి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ మరియు గ్రామ వార్డు సచివాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎస్ సుబ్రహ్మణ్యం, అలాగే టిడిపి నాయకులు చంద్రప్ప తిమ్మా నాయుడు దాదు ప్రేమ్ కుమార్ బీసీ సెల్ అధ్యక్షుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలు గవి మఠం సహాయ కమిషనర్ కె రాణిపై వివక్ష దారుణం

## ఎస్సీ, ఎస్టీ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక గవి మఠం సహాయ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న దివ్యాంగురాలు కె రాణి పట్ల గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి వివక్ష ప్రదర్శించి, అవమానించడం దుర్మార్గపు చర్యగా జిల్లా ఎస్సీ ఎస్టీ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి మండిపడ్డారు. శనివారం విజిలెన్స్ అండ్ మార్నింగ్ టీ రింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి విలేకరులతో మాట్లాడారు. సహాయ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కె. రాణి ఉద్యోగులతో మమేకమై ఎంతో బాధ్యతగా గవి మఠం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. కేవలం తన వ్యక్తిగత పనులకు అడ్డు పడుతున్నారన్న అక్కసుతో ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి ఆమె పట్ల అనవసరమైన ఆరోపణలు చేయడం భావ్యం కాదని వాపోయారు. ఉత్తరాధికారి ఆదోని, తుంకూర్ ప్రాంతాల్లో బాడుగుల వసూళ్లు కాలేదని దేవదాయ శాఖ తిరుపతి ఆర్ జె సి కి ఫిర్యాదు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. వారి నోటీసుల మేరకు సిబ్బందితో కలిసి తుంకూర్ అద్దె గదుల బాడుగలు వసూలు చేసేందుకు వెళితే తప్పేంటని నిలదీశారు. పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర స్వాములు వృద్ధాప్యంలో తన సొంత పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నారని, ఉత్తరాధికారిగా తమరు పీఠాధిపతులకు ఎప్పుడైనా కనీసం సపర్యలు చేశారా అని నిలదీశారు. మఠం భూములను తాకట్టు పెట్టిన చరిత్ర మీది, అలాంటి మీరు పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర స్వాముల పై ప్రేమ వలకబోయడం ఏమిటో ప్రజలకు తెలపాలన్నారు. ఉత్తరాధికారి ముసుగులో మీరు చేస్తున్న పనులకు అడ్డు తగులుతున్నారన్న అక్కసుతో దివ్యాంగురాలు సహాయ కమిషనర్ కె. రాణిపై అనవసరమైన ఆరోపణలు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్తులో మాదిగ మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

# ఖమ్మంలో సిపిఐ బహిరంగ సభకు

## కార్యకర్తలు తరలి రావాలని సిపిఐ నాయకులు పిలుపు




పెద్దవడుగూరు మేజర్ న్యూస్ ఖమ్మం బహిరంగ సభ ఈనెల 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరిగే శత వార్షికోత్సవాలకు సి.పి.ఐ మరియు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సి.పి.ఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, నారాయణ, అంకన్న, మండల కార్యదర్శి వెంకట్ రాముడు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రంగనాయకులు ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయప్ప, ప్రేమ్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్లో సి.పి.ఐ పార్టీ ఆధ్వర్యంలో జీపు జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సి.పి.ఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా ఖమ్మంలో గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేస్తోంది అన్నారు. కావున సిపిఐ పార్టీ అభిమానులు రైతులు, కూలీలు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు హుస్సేన్ పీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్ గౌడ్, నారాయణ, నాగేంద్ర, మాబు, ప్రజా నాట్యమండలి కళాకారులు నాగరాజు వెంకటరాముడు, అకులప్ప పాల్గొన్నారు.

# గిరిజన ప్రజా సంక్షేమ సంఘం (జిపిఎస్ఎస్) గౌరవ అధ్యక్షులుగా వి.గోవింద నాయక్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గిరిజన ప్రజా సంక్షమ సంఘం గౌరవ అధ్యక్షులుగా వి గోవింద నాయక్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజన హక్కుల కోసం, వివిధ సంఘాలలో గిరిజన సమస్యల పైన విద్యార్థుల పైన ఎన్నో పోరాట ఉద్యమాలు చేసి, గిరిజన వర్గాలకు చైతన్యవంతులుగా చేసినారు వజ్రకరూరు మండలం, వెంకటాంపల్లి చిన్న తండాకు చెందిన వి. గోవింద నాయక్ ను గిరిజన ప్రజా సంక్షమ సంఘం (జిపిఎస్ఎస్) గౌరవ అధ్యక్షులుగా నియమించినట్టు తెలిపారు. నూతనంగా గిరిజన నియమితులైన వి. గోవింద నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని బాధ్యతగా పనిచేస్తానని, గిరిజన హక్కులను భంగం కలగకుండా ప్రతి ఒక్క గిరిజనులకు న్యాయం చేసే విధంగా నేను పోరాటలు చేస్తానని, రాష్ట్రంలో ఉన్న గిరిజనులందరినీ చైతన్యపరిచి వారిని సంఘటితం చేస్తానని గిరిజన సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని వారు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గర్మా మల్లి కార్జున నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# వీరభద్ర స్వామి క్రికెట్ టీంకు టీ షర్టులు పంపిణీ

## ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే కాలవ భరత్

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం తాళ్ళకెర గ్రామంలో వీరభద్ర స్వామి క్రికెట్ టోర్నమెంట్ పెద్దలు యువకులు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటకు ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ భవిష్యత్తు నాయకుడు కాలువ భరత్, టీం సభ్యులకు టీ షర్టు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ కాలువ సన్నన్న నాయకులు కార్యకర్తలు యువత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలువ భరత్, సన్నన్న , బ్యాక్ పట్టి క్రికెట్ ఆడి యువకులకు ఉత్సాహపరిచారు. వారు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని ఆరోగ్యంగా





ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమైనవి ఓడిపోయిన వారు నిరసన పడకుండా మళ్లీ గెలిచేందుకు కృషిచేయాలన్నారు .చదువుతోపాటు క్రీడల్లోనూ యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులై క్రీడాకారులుగా వెలుగులోకి రావడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహతపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం క్రీడలు యువత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అలాగే మండల కన్వీనర్ కాలువ సన్నన్న మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోను రాణించి రాష్ట్ర జాతీయ స్థాయిలో సన్నన్న గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఘనంగా సన్మానించిన నాయకులు ఈ కార్యక్రమంలో బెస్త శ్రీరాములు గ్రామ కమిటీ అధ్యక్షులు, బేలోడు సంజీవ, ఎస్సై చిన్న రాయుడు, కాంట్రాక్టర్ దురుగేష్ ఏపీ దొడ్డి రాజు, కెపి కుంట రాముడు, వెంకటేశులు ,గోనబావి రమేష్ సర్పంచ్ నాగరాజు ,దేవేంద్ర జయరాంరెడ్డి, తాళ్ళకేర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

### – ఆలయ కమిటీ చైర్మన్ గా పంపు దుబ్బ నారాయణ

**రాప్తాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్వయంభుగా వెలసిన పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయం నూతన కమిటీని దేవాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా పంపు దుబ్బ నారాయణ ,కమిటీ సభ్యులుగా రమాదేవి , శాంతి , వాసుదేవరా ,ఆదిశేష, రమేష్ తదితరులు నియమితులయ్యారు అనంతరం కమిటీ సభ్యులు నూతన చైర్మన్ పంపు దుబ్బ నారాయణ ను సన్మానించారు . ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేటట్లు కృషి చేస్తానని అదేవిధంగా ఆలయానికి నిధులు రాబట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తానని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు గంజి మల్లికార్జున, రామాంజనేయులు తెదేపా నాయకులు సర్పంచ్ సాకే తిరుపాల్ , కేశవ తదితరులు పాల్గొన్నారు .

## నూతన ఎస్సై ఎస్ కే వలీ బాషాకు స్వాగతం



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్సై ఎస్ కే వలీ భాష బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకులు నాగవనపల్లి మంజునాథ్ స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఆయనకు శాలువాతో సత్కరించి సాగరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం నాగవనపల్లి మంజునాథ్ మాట్లాడుతూ నూతన సంవత్సర మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## టిడిపి నగర అధ్యక్షులు సుధాకర్‌ను సన్మానించిన మార్కెట్ యార్డు చైర్మెన్ దండు శ్రీనివాసులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** టిడిపి అనంతపురం నగర అధ్యక్షులుగా నియమితులైన సుధాకర్ యాదవ్ ని శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్,తెలుగు యువత నాయకులు కాయల సురేష్ యాదవ్,చెరువు ఆయకట్టు చైర్మన్ జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ఫ్లవర్ బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీలర్ మసూద్ వలి,చలమయ్య యాదవ్ ,ఐటిడిపి మునేంద్ర,దేరంగుల శంకరయ్య కాయల శివ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శత జయంతి ముగింపు సభ విజయవంతం చేయండి

**తనకల్లు, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న శత జయంతి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సిపిఐ కదిరి నియోజకవర్గ కార్యదర్శి పవన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిపిఐ కన్వీనర్ రెడ్డప్ప, మధు నాయక్ ఆధ్వర్యంలో శత జయంతి కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 1925లో ఆవిర్భవించిన సిపిఐ రైతులు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పార్టీ పాత్రను గుర్తు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలు ఖమ్మం సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌడప్ప యాదవ్, రవి, మహిళా నాయకురాలు సుగుణమ్మ, గిరిజన నాయకుడు రవీంద్ర నాయక్, నిరంజన్, రెడ్డప్ప, కిష్టప్ప,రామాంజులమ్మ, రమణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 13న ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి దివ్యాంగుల పారా అథ్లెటిక్స్ పోటీలు

**అనంతపురం, మేజర్ న్యూస్:** 2026 జనవరి 27 వ తేదీ , నెల్లూరు లో జరగబోయే లి" రాష్ట్ర పారా అథ్లెటిక్ చాంపియన్ షిప్ 2026"లి ఎంపికకు ఉమ్మడి అనంతపురం జిల్లా క్రీడాకారులు, అనంతపురం నీలం సంజీవరెడ్డి స్టేడియం నందు 13 తేదీన మంగళవారము జరగనున్న ఉమ్మడి అనంతపురం జిల్లా లోని పారా అథ్లెటిక్స్ క్రీడాకారులు అందరూ కూడా జనవరి 12వ తేదీ సోమవారం సాయంత్రం 5:00 గంటలకు లోపు తమ పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే 13 తారీకున ఈవెంట్ నిర్వహించబడును. నీలం సంజీవరెడ్డి స్టేడియం (పి టి సి గ్రౌండ్) వద్ద హాజరు కావాల్సిందిగా కోరడం జరుగుతుంది. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఉమ్మడి అనంతపురం జిల్లా. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: o91 93903 88169,o91 80741 06154,o91 8500964473



## ప్రత్యేక పూజలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం యందు ఉదయం నుండి ఆలయ శుద్ధి, అలంకరణ, అభిషేకాలు, అర్చనలు,ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి దూప, దీప నైవేద్యం సమర్పించి భక్తాదులకు స్వామి వారి దర్శనబాగ్యం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రాంగణం శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. మండలకేంద్రంలోని గీతా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మతిస్థిమితం లేక బాలిక కుంటలో పడి మృతి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుటాలపల్లి గ్రామానికి చెందిన రవిచంద్రారెడ్డి,ఉమాదేవిల కుమార్తె సాయి సంకీర్తన (17) సంవత్సరాలు మతిస్థిమితం లేక నల్ల సింగ య్యగారిపల్లి సమీ పంలో ఉన్న సింగిని కుంటలో పడి శనివారం మృతి చెందినట్లు నల్లమాడ పోలీసులకు రవిచంద్రారెడ్డి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు...రవి చంద్రారెడ్డి, ఉమాదేవిలు జీవనోపాధి కోసం బెంగళూరుకు వెళ్లి జీవనం సాగిస్తూ.. కుమార్తె సాయిసంకీర్తన భార్య ఉమాదేవి తల్లిదండ్రులు ఇంటి వద్దనే నల్ల సింగయ్యగారిపల్లి లో ఉండేది. గత కొన్ని రోజులుగా తనలో తానే మాట్లాడుకునేదని అక్కదేవతల అమ్మవారు ఆవహించి ఉండటం చేత మానసిక స్థితి సరిగా లేకపోవడం చేత శనివారం తెల్లవారుజాము నుంచి కనిపించకపోవడంతో చుట్టు పక్కల ప్రాంతాల్లో గాలించినకనపడలేదన్నారు. ఈ క్రమంలోనే గొర్రెల కాపర్లు నల్ల సింగయ్యగారిపల్లి వద్ద ఉన్న సింగినికుంటలో మృతి చెందినట్లు సమాచారం అందించడంతో ఊరు నుంచి వచ్చి చూసి తమ బిడ్డేనని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు.

## బదిలీపై వెళుతున్న ఎస్సై ఇషాక్ బాషాకు సన్మానం



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు అమరాపురం ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఎస్సై ఇషాక్ బాషా కు అంబేద్కర్ స్మృతి వనం సభ్యులు ఘనంగా శనివారం శాలువా పూలమాలలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్మృతి వనం అధ్యక్షుడు ఉదు గూరు శివకుమార్, గౌరవ అధ్యక్షులు నారాయణప్ప, జయకుమార్, సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఉదుగూరు తిప్పేస్వామి, చిట్టనడుకు మహాలింగప్ప,చెన్నప్ప, సురేష్, రామచంద్రప్ప, రఘు, దేవరాజు, ఓంకార్ ,నాగరాజు, చంద్ర, హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్మృతి వనంనాయకులు నారాయణప్ప, శివకుమార్, జయకుమార్ లు మాట్లాడుతూ మండలంలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ తన వంతు కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్మృతి వనం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని బదిలీపై వెళుతున్న ఎస్ఐ ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు పాల్గొన్నారు.

## నేడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలు నేడు మండల కేంద్రం లోని వడ్డే గోపన్న సర్కిల్ నందు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వడ్డెర సేవా సంఘం నాయకులు తెలిపారు. ఓబన్న జయంతి వేడుకలపై శనివారం మండల కేంద్రంలో వడ్డెర సేవా సంఘం సమావేశమయ్యారు. నేను జరిగే వేడుకలపై చర్చించారు. మండల వ్యాప్తంగా ఉన్న వడ్డెర కుల బంధువులు ఈ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సేవా సంఘం అధ్యక్షుడు ఈడగొట్టు ఆంజనేయులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పేక రాయుళ్లపై పోలీసుల దాడి..



**గుమ్మగట్ట మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం లోని 75 వీరాపురం గ్రామంలో తాండ సమీపంలో కొండల్లో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్ల స్థావరాలపై మెరుపు దాడి చేసి ఐదు మందిని అదుపులోను తీసుకొని 4 700 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై చిన్న రాయుడు వెల్లడించారు. ఈ దాడిలో పోలీస్ కానిస్టేబుల్స్ చక చక్యంగా పేకాట ఆడుతున్న స్థలాలపైపై దాడి నిర్వహించి నిందితులను అదుపులోను తీసుకున్నారు.

### నేడు అధికార లాంఛనాలతో
## వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమర యోధుడు, వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని నేడు ఆదివారం వడ్డెర్లు తరలిరావాలని మండల వడ్డెర్ల సంఘం నాయకులు తెలియజేశారు.వడ్డే ఓబన్న దేశం కోసం బ్రిటిష్ తో పోరాడి తన ప్రాణాలను సైతం అర్పిం చారన్నారు. మండలం లో ఉన్న స్థానిక వడ్డే ఓబన్న స్తూపం లేదా ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరకు చేసుకోవాలన్నారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం ఘనంగా జరిపించి వడ్డెర్ల ఐక్యత చాటాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆచరణలో జరిగే ఈ వేడుకలకు అధికారులు నాయకులు సైతం పాల్గొనాలని తాసిల్దార్ రామనాథరెడ్డి కోరారు.




## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పును వెనక్కి తీసుకోవాలి

### – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షానావాజ్ డిమాండ్

**హిందూపురం మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షానావాజ్ హిందూపురం ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2005లో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకానికి పేరు మార్పు చేసి కూటమి ప్రభుత్వం మహాత్మా గాంధీని అవమానించిందని ఆయన ఆరోపించారు. అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. ఈ పథకం ప్రకారం పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన షానావాజ్, కూటమి ప్రభుత్వం దీనిని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు బలోపేతం చేసి, జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయిలో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా మాస్‌లు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఏటా కేంద్రం దాదాపు 1.5 లక్షల కోట్లు ఈ పథకానికి కేటాయిస్తున్నప్పుడు, రాష్ట్ర లోటు బడ్జెట్‌కు 40 శాతం కేటాయించుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో తూట్లు పొడుస్తున్నారని ఆయన అన్నారు. దీనివల్ల రాష్ట్ర ఆర్థిక బారం పడి తీవ్ర నష్టం సంభవిస్తుందని హెచ్చరించారు. అనంతరం స్థానిక పట్టణంలోని గాంధీ సర్కిల్ లో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వి.అగ్రహారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**అమరాపురం మేజర్ న్యూస్:** మండలంలోని వి. అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్య సిబ్బంది నేతృత్వంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా అంబరాన్ని తాకేలాగా పాఠశాల హెచ్ఎం శ్రీ డాక్టర్ కోలా లక్ష్మనారాయణ గారి ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు కరిబడప్ప మిగతా ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎద్ల బండ్లపై ఊరేగింపుగా హరిదాసును పాఠశాలలోకి ఆహ్వానించారు. తర్వాత భోగి మంటలు వేసి, చుట్టూ పాటలు, కోలాటం నృత్యం చేశారు. కుస్తీ పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీటితోపాటు



కోడిపందాలు, వడ్లను దంచుట, మజ్జిగ ను చిలుకుట, రాగులను శుభ్రం చేయుట, విసర్రాయితో రాగి పిండి చేశారు. స్వయానా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మనారాయణ సంక్రాంతి ప్రత్యేకం తీయపు పొంగలిని వండారు. విద్యార్థులు రైతుల లాగా పంట నూర్పిడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరన్న గారు ధర్మపురం విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు సంప్రదాయ వస్త్ర పోటీలు (ఫ్యాషన్ షో) ఆలరించింది ఈ సందర్భంగా ముఖ్య అతిథి వీరన్న, పాఠశాల హెచ్ఎం లక్ష్మనారాయణ ప్రసంగించారు .విద్యార్థులకుబహుమతులు, రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులైన ఎంజరప్ప, పిడి చంద్రిక, రామాంజనేయులు, సురేంద్ర, శ్రీనివాసులు, తేజస్విని పూర్వ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌతు లచ్చన్న విగ్రహ పిల్లర్ కూల్చివేత ఖండనీయం..

### చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం..

### గౌడ, ఈడిగ సంక్షమ సంఘం హెచ్చరిక

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** స్వర్గీయ డాక్టర్ పెరియార్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ ఏర్పాటు కోసం అనంతపురం నగరంలోని టీటీసీ వద్ద ఏర్పాటు చేసిన పిల్లర్‌ను నేషనల్ హైవే అథరిటీ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడాన్ని గౌడ, ఈడిగ సంక్షమ సంఘం నాయకులు తీవ్రంగా ఖండిరచారు. ఈ ఘటనకు నిరసనగా గౌడ, ఈడిగ సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్ర కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనకు ఈడిగ భవన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు నాయనపల్లి రాజు, మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్, పాలిచర్ల ఆదినారాయణ, చంద్ర, ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షుడు కుల్లాయప్ప, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయిస్వామి, బీసీ సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ బాబు, బీసీ యువజన విభాగం నాయకుడు మనోజ్, బీసీ సంక్షమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు, నాగభూషణం, శంకర్ గౌడ్‌తో పాటు పలువురు గౌడ సంఘాలు, బీసీ నాయకులు ఆదినారాయణ, జై భీమ్రావు పార్టీ నరేష్ ఇతర సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు ఘాటుగా స్పందిస్తూ.. స్వాతంత్ర సమరయోధుడిగా, బీసీ ఉద్యమ పితామహుడిగా గుర్తింపు పొందిన డాక్టర్



పెరియార్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం బీసీ వర్గాల ఆత్మగౌరవంపై దాడి చేసినట్టేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇది ఉద్దేశపూర్వక చర్యగా భావిస్తున్నామని, ఇలాంటి చర్యలను గౌడ సమాజం ఎప్పటికీ సహించదని హెచ్చరించారు. ఈ ఘటనపై సంబంధిత ఎంపీలు, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు కూడా దీనిపై స్పష్టంగా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో గౌడ, ఈడిగ సంక్షమ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## హిందూ ధర్మ సంరక్షణ మన ధ్యేయం

### కోన కన్వా శ్రమ పీఠాధిపతి దత్తానంద గిరి స్వామి.
### హిందుత్వాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెబుదాం.
### లేపాక్ష ఆలయ చైర్మన్ రమానందన్.



**లేపాక్ష మేజర్ న్యూస్:-** హిందూ ధర్మాన్ని పరిరక్షంచుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందూ పై ఉందని కోన కన్వాశ్రమ పీఠాధిపతి దత్తానంద గిరి స్వామి పేర్కొన్నారు. శనివారం రాత్రి హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దత్తానందగిరి స్వామి మాట్లాడుతూ, హిందూ ధర్మాన్ని ప్రాచీన కాలం నుండి దెబ్బతీసేందుకే పలువురు ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు. ప్రాచీన భారతీయ సాంప్రదాయాలను హిందువులు సంపూర్ణంగా ఆచరించాలని సూచించారు. లేపాక్ష ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, హిందుత్వాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెబుదామని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను మనం ఆచరిస్తూ ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలన్నారు. హిందూ ధర్మాన్ని ఆచరించేందుకే ఆలయాల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆలయాల్లో హిందూ సాంప్రదాయక శిల్పాలు, చిత్రాలు నేటికీ సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు. హిందూ ధర్మ రక్షణ మనందరి బాధ్యత అన్నారు. అనంతపురం విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ మాట్లాడుతూ, భారతదేశంలో హిందుత్వాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ దేశ గౌరవ, ప్రతిష్టలను కాపాడాలన్నారు. హిందుత్వం అన్ని మతాలకు తల్లి వంటిది అన్నారు. ఇతర దేశాల్లో హిందువుల పై దాడులు వెంటనే ఆపాలన్నారు. అన్ని మతాలను సమానంగా హిందూ మతం ఒక్కటే చూస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్యాచారులు సుధా ప్రవంతి ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా చిన్నారులు చేసిన నృత్య నాటికలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు రమేష్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి, మండల నాయకులు దత్తు రెడ్డి, గోవిందరెడ్డి, నవీన్, చంద్రశేఖర్, నీరు గంటి ఆంజనేయులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, శివాజీ యువసేన సభ్యులు, హిందుత్వ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పలు వైసిపి కుటుంబాలను పరామర్శించిన బొమ్మన శ్రీరామిరెడ్డి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో వైసిపి నాయకుడు హమాలి వెంకటప్ప మాతృమూర్తి ముంటిమడుగు మునెమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ సింగల్ విండో చైర్మన్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైసిపి నాయకులు దుద్దకుంట భాస్కర్ రెడ్డి ,కొప్పెర్ల నాగవర్దన్ రెడ్డి, లగిశెట్టి నాగరాజు,జెల్లి శ్రీనివాసులు యాదవ్ తదితరులు ఆమె మృతదేహానికి పూలమాలయ వేసి నివాళులర్పించడం జరిగింది.అదేవిధంగా మండలంలోని పి.జలాలాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బాల నరసింహారెడ్డి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ సింగల్ విండో చైర్మన్ బొమ్మన శ్రీరామిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ నాగన్న, కురుబ మల్లి, రమేష్ రెడ్డి నివాలర్పించడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## జీఎస్టీ తగ్గింపుతో ప్రజల్లో హర్షం..

### అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మనారాయణ

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మనారాయణ అన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ చాటర్డ్ అకౌంట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జీఎస్టీ 2.లా లో భాగంగా నిర్వహించిన ఔట్రీచ్ కార్యక్రమంలో(అవగాహన కార్యక్రమం) కస్టమ్స్, సెంట్రల్ టాక్స్ కమిషనర్ ఆనంద్ కుమార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు మీడియా తో మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం సామాన్యుడి కుటుంబ భారాన్ని, ఖర్చులను తగ్గించే విధంగా ప్రతి వస్తువు మీద ట్యాక్సులను తగ్గించడం జరిగిందన్నారు. అనంతరం కస్టమ్స్, సెంట్రల్ టాక్స్ కమిషనర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ క్షత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచడానికి, ఇంకా ధరలు ఎక్కడైనా



అందుతున్నాయా లేదా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ధరలు కిందకు చేరుతున్నాయా లేదా అనేది చూడడానికి కూడా ఎక్కడికక్కడ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.

### అట్టహాసంగా ప్రసాద్ స్కూల్ లో ఘనంగా ముందస్తు

## సంక్రాంతి సంబరాలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** సంక్రాంతి పండగ అంటేనే పచ్చని పంటలు రైతులు ప్రజలు సంతోషంగా జరుపుకునే సంక్రాంతి పండుగ,మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, తెలుగు సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని ప్రసాద్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ గుప్తా, నాగరాజు గుప్తా, గంగాధర్ గుప్తాలు తెలియజేశారు. శనివారం నగరంలోని రెండవ రోడ్డు ప్రసాద్ కాన్సెప్ట్ స్కూల్ ఆవరణంలో మందుస్తు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్కూల్లో ఘనంగా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు అంగరంగ వైభవంగా నృత్యా కార్యక్రమాలు నిర్వహించి చలిమంటలు కాచుకొని ఆనందోత్సవ నడుమ సంబరాలు నిర్వహించుకున్నారనీ వారు తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు రైతులు సంతోషంగా ఉండాలని వారు ఆ ముక్కోటి దేవతలను కోరుకున్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా నృత్య



కార్యక్రమాన్ని చేపట్టారు. సంక్రాంతి అంటే సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పండుగ కాదని తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు భవిష్య తరాలకు తెలిసే పండుగని వారు తెలిపారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థ ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్షలో ఔట్ సోర్సింగ్ ద్వారా

## పోస్టుల భర్తీకి నోటిఫికేషన్..

### సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త టీ. శైలజ

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష అమరావతి వారు జిల్లాల వారిగా సమగ్ర శిక్ష కార్యాలయము ద్వారా నిర్వహించబడుచున్న కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న భోదన, భోధనేతర సిబ్బంది పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసుకొనుటకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త టీ. శైలజ తెలిపారు. ఈ పోస్టులకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని సదరు పోస్టులకు ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థుల నుండి ఈనెల 12వ తేదీ నుండి 23 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. అనంతపురము జిల్లాలో టైపు-3 మరియు టైపు-4 కేజీబీవీలకు సంబంధించి 72 ఖాళీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, ఏఎన్ఎమ్, అకౌంటెంట్, పార్ట్ టైం టీచర్స్, వార్డన్ పోస్టులు జిల్లా యూనిట్గా, కుక్, హెడ్ కుక్, స్వీపర్, స్కావెంజేర్, డే/నైట్ వాచ్ ఉమెన్, చౌకిదార్ పోస్టులు మండల యూనిట్ గా పరిగణించి ఎంపిక చేయబడుతుందన్నారు. నిబంధనలు ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తు నమూనా, విద్యార్హత వివరాలు, గౌరవ వేతనం, కేజీబీవీ ల వారీగా ఖాళీ పోస్టుల సంఖ్య, ఖాళీల రోస్టర్ పాయింట్లు, ఇతర నియమ నిబంధనలు అనంతపురం సమగ్ర శిక్ష వెబ్సైట్లో పొందుపరచడమైనది. కేవలం నోటిఫై చేసిన ఖాళీ పోస్టులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి చేసిన దరఖాస్తులను, అర్హతకు సంబందించిన ధ్రువ , స్టడీ సర్టిఫికెట్స్ ( నాలుగు గురించి పదవ తరగతి ), ఆధార్, క్యాస్ట్ సర్టిఫికెట్ కాపీలను గజిటెడ్ అధికారితో అటేస్టేడ్ చేయించి ప్రతి పోస్టుకు విడి విడిగా దరఖాస్తునకు జతపరచి మండల యూనిట్ గా పరిగణించే పోస్టులకు ఆ మండల విద్యాశాఖాధికారి కార్యాలయములో జిల్లా యూనిట్ పరిగణించే పోస్టులకు సమగ్ర శిక్ష కార్యాలయము. లెనిన్ నగర్, టి.వి.టవర్ దగ్గర, అనంతపురము లో కార్యాలయ పని వేళల్లో ఈనెల 23 వ తేదీ సాయంత్రము 5.00 గంటల లోపు సమర్పించాలన్నారు. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవన్నారు.